


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 2, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## విద్యార్థులు శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకోవాలి



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

# మన్యంలో పేలిన తూటా...

2 లో..



ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త: గత కొన్ని రోజులు గా తెలంగాణ ఛతిస్గడ్ సరిహద్దు ప్రాంతంలో అలజడి నెలకొంది. ఈ క్రమంలో వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీ యువకులను ఇన్ఫార్మర్ల నేపంతో మావోయిస్టుల హత్య చేసిన ఘటన పాఠకులకి విధితమే...దీనితో బలగాలు అప్రమత్తం అయ్యాయి. గ్రేహౌండ్స్,యాంటీ మావోయిస్టు స్క్వాడ్ బృందాల క్యూబింగులు ఒక వైపు, మావోయిస్టుల వారోత్సవాలు మరో వైపు జరుగనున్న నేపథ్యంలో మన్యం చిగురుటాకుల వణికిపోతుంది. అటవీ సమీప ప్రాంతాల పల్లెల్లో ప్రజలకు ప్రశాంతత కరువైంది.పీఎల్ జీఏ ఆవిర్భవించి 24 సంవత్సరాలు అవుతున్న సందర్బంగా డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వార్షికోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.ఏజెన్సీలో ఏ క్షణం ఏమి జరుగుతుందో అని అనుక్షణం భయం గుప్పెట్లో ప్రజలు ఉన్నారు.ఈ క్రమంలో ఏటూరునాగారం చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ ఘటనతో మన్యం మరో మారు ఉలిక్కిపడింది.

ఏటూరునాగారం చెల్పాక ఐలాపూర్ అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్...

గ్రే హౌండ్స్,యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్‌లో ఎదురుపడ్డ మావోయిస్టు దళం...?

ఎదురు కాల్పులలో ఏడుగురు మావోయిస్టులు మృతి...

మావోయిస్టు పార్టీ ఇల్లెందు నర్సంపేట ఏరియా దళం కమాండర్ భద్రు మృతి..

చల్పాక గత చరిత్రలోను రక్తపు మరకలు....



## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



16లో.. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిచాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి సూచించారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని స్థానిక ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వంటల పోటీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ఈ పోటీల్లో చేసిన తీరుగా పాఠశాలల్లో కూడా చేయాలని తెలిపారు.

## సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి



9వ పేజీ...

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మొదటి రోజు డిసెంబరు ఒకటో తేదీన వరంగల్లోని కాశీబుగ్గ జంక్షన్ నుండి ఓ సిటి స్టేడియం వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. కాశిబుగ్గ జంక్షన్ నుండి ఓసిటి మైదానం వరకు సాగిన 2కె రన్ ర్యాలీలో కలెక్టర్, జిల్లా అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా ...

హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

# మన్యంలో పేలిన తూటా...



ము

ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు కాలనీలో తేదీ: 2311 2024న ఇద్దరు అమాయక ఆదివాసులు ఊయకే.రమేశ్ ,ఊయకే.అర్జున్ లను మావోయిస్టులు హత్య చేసిన తరువాత ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ములుగు జిల్లా పోలీస్ బృందం మావోయిస్ట్ పిఎల్ జి ఏ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు ఉదయం 6.18 గంటల సమయంలో పూల కొమ్మ అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా సుమారు 12 నుండి 13 మంది ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టులు ఆలివ్ గ్రీన్ దుస్తులు ధరించి ఉన్నారు. పోలీసులను చూసి వారి వద్ద ఉన్న మారణాయుధాలతో పోలీసులను చంపాలనే ఉద్దేశంతో కాల్పులు ప్రారంభించగా, పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకొని వారిని లొంగిపొమ్మని పదే పదే హెచ్చరికలు చేసిన మావోయిస్టులు వినకుండా కాల్పులు జరుపుచుండగా పోలీస్ వారు తమ ఆత్మ రక్షణలో భాగంగా ఎదురు కాల్పులు జరిపినారు.కొంత సమయం తర్వాత తగిన జాగ్రత్తలు తీసుకొని పోలీస్ వారు సంఘటన స్థలంలో పరిశీలించగా ఏడుగురు సిపిఐ మావోయిస్ట్ పార్టీ తెలంగాణ క్యాడర్ కి చెందిన జె ఎఫ్ డబ్ల్యూ బి డివిసి సభ్యులు 1) కుర్సం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు, 2) ఏగోలపు మల్లయ్య అలియాస్ కోటి, జిల్లా కమిటీ సభ్యుడు, 3) జమున, ఏరియా కమిటీ సభ్యురాలు 4) కరుణాకర్, ఏరియా కమిటీ సభ్యులు గా గుర్తించినాము. మృతి చెందిన మిగతా ముగ్గురు పార్టీ సభ్యులను గుర్తించాల్సి ఉంది. సంఘటన స్థలం నుండి రెండు ఏకె47, ఒక జి3, ఒక ఐన్సాస్, ఒక 303 రైఫిల్, ఒక సింగిల్ షాట్, ఒక తపంచా మరియు కొన్ని కిట్ బ్యాగ్ లు, మావోయిస్ట్ విప్లవ సాహిత్యం,కొంత సామగ్రిని సంఘటన స్థలం నుండి పోలీసులు స్వాధీన పరచుకున్నారని తెలిపారు. సంఘటన స్థలం నుండి నుండి పారిపోయిన మిగతా మావోయిస్ట్ పార్టీ సభ్యులను లొంగిపోవాలిసిందిగా విజ్ఞప్తి చేశారు. వారు లొంగి పోయినట్లయితే వారికి ప్రభుత్వపరంగా వారికి పునరావాసం కలిపించి, అన్ని విధాలుగా వారికి అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. ఈ సంఘటన పై పోలీసులు ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన మావోయిస్టు నేత భద్రు పై 20 లక్షల రూపాయల రివార్డు ఉందని సమాచారం.





### నాడు లచ్చన్న... నేడు భద్రు...

తెలంగాణలో తిరిగి మావోయిస్టులు పుంజుకుని ఏజెన్సీ ప్రాంతంపై పట్టు సాదించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ములుగు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పట్టు కోసం ప్రయత్నిస్తున్న మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.ఛత్తీస్ గఢ్ లోని దండకారణ్యానికి వెళ్లే మార్గం లేకపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజనల్ కమిటీ లచ్చన్న దళం తీవ్ర వర్షాలు, వరదల నేపథ్యంలో కరకగూడెం అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పుల్లో అరుగురు మావోయిస్టులు మృతి చెందిన ఘటనతో మావోయిస్టులకి కోలుకోలేని దెబ్బ తగిలింది.ఆ ఘటనలో మావోయిస్టు అగ్రనేత,మణుగూరు ఏరియా కార్యదర్శి లచ్చన్న దంపతులు ఉన్నారు.సెప్టెంబర్ లో జరిగిన ఈ ఘటన మరవక ముందే చల్పాకలో జరిగిన ఎన్కౌంటర్ తో మావోయిస్టులకి మరో ఎదురు దెబ్బ తగిలింది.సోమవారం నుంచి పీఎల్ జీప వారోత్సవాల నేపథ్యంలో ఒకరోజు ముందే చెల్పాక ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఈ భారీ ఎన్ కౌంటర్ చోటు చేసుకోవటంతో ఈ ప్రాంతం ఉలిక్కి పడింది.పీఎల్ జీప వారోత్సవాల దృష్ట్యా పోలీసులు అటవీ ప్రాంతంలో కూంబింగ్ మరింత విస్తృతం చేసిన క్రమంలో చెల్పాక ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలుస్తుంది. ఈ ఘటనలో మావోయిస్టు కీలక నేత భద్రు మృతితో పోలీసులు మరింత అప్రమత్తమైనట్లు సమాచారం.

### గతాన్ని గుర్తు చేసిన తాజా ఎన్కౌంటర్..

ఏటూరునాగారం చెల్పాక గ్రామ సమీపాన 1991 జూన్ 21వ తేదీన అప్పటి పీపుల్స్ వార్, ఇప్పటి మావోయిస్టు పార్టీ నక్సలైట్లు భారీ మందుపాతర పేల్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన అప్పటి ఈ ఘటనలో ఏటూరునాగారం సీఐ సంతోష్ కుమార్,ఎస్ఐ కిషోర్ కుమార్ సహా ఏడుగురు సీఆర్ పీఎఫ్ పోలీసులు మరణించారు. రాజీవ్ గాంధీ మరణానంతరం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల పోలింగ్ రోజునే నక్సలైట్లు ఈ ఘటనకు పాల్పడ్డారు.చల్పాక పోలింగ్ కేంద్రంలోని బ్యాలెట్ బాక్సులో సిరా పోసి, పోలీసులకు సమాచారం అందేలా చేసి,వారిని రప్పించి మరీ నక్సల్స్ ఈ భారీ మందుపాతర పేల్చారు.ఇప్పుడు అదే గ్రామ సమీపంలో జరిగిన భారీ ఎన్కౌంటర్ గత సంఘటనలను మరో సారి గుర్తు చేస్తోంది.

### జిల్లాలో హై అలెర్ట్...

ఇన్ఫార్మర్లనేపంతో వాజేడు మండలంలో మావోయిస్టులు చేసిన జంట హత్యలు,చల్పా కఎన్కౌంటర్ నేపథ్యంలో ములుగు జిల్లాలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు.ములుగు జిల్లా కేంద్రంతో పాటు మావోయిస్టు ప్రభావిత మండలాలైన వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, తాడువాయి, మంగపేట, ఏటూరునాగారం,గోవిందరావుపేట ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలు మోహరించినట్టు తెలుస్తోంది.మావోయిస్టులతో ఎదురు కాల్పులు జరిగిన ప్రాంతాన్ని ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ పరిశీలించారు. ఏటూరునాగారం చల్పాక అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం భారీ ఎన్కౌంటర్లో ఎదురుకాల్పుల్లో మొత్తం ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చాంశానియమైది.అయితే, ఎన్కౌంటర్ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ప్రతీకార చర్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారు.ఈ ఘటనతో తెలంగాణ రాష్ట్ర సరిహద్దు రాష్ట్రాలలో పోలీసు బలగాలు అప్రమత్తమయ్యాయి...







## ఈనెల డిసెంబర్ 5న బస్సు భవన్ ముట్టడికి సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు

ప్రభాతవార్త, బాలసముద్రం:

:కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పట్టించుకోని ధోరణిని నిరసిస్తూ జేపీసీగా 5 డిసెంబర్ 2024న (గురువారం) చలో బస్ భవన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జేపీసీ నాయకులు తెలియజేశారు. జేపీసీగా పలు దఫాలుగా ముఖ్యమంత్రి గారిని కలిసి వారు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతిపత్రాలు ఇచ్చిన కూడా ఫలితం లేకుండా పోయింది.... పలు దఫాలుగా నిరసన కార్యక్రమాలు ,ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేసి ఉన్నాము..... ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను దాటవేస్తున్నట్టు గ్రహించి, డిమాండ్ల సాధన కోసం జేపీసీ తలపెట్టిన చలో బస్ భవన్ కార్యక్రమానికి డ్యూటీలు లేని సోదర, సోదరీమణులు, నైట్ అవుట్ దిగిన సోదరులు, వీక్లీ ఆఫ్ లో ఉన్న ఏడీసీలు ,సూపర్వైజర్స్, గ్యారేజ్ సోదరులు తప్పక హాజరు కావాల్సిందిగా జేపీసీ నాయకులు కార్మికులు తెలియజేస్తూ ప్రచారం చేస్తున్నారు. వరంగల్ రీజియన్ లోని అన్ని యూనియన్ల నాయకులకు మనవి చేస్తూ జేపీసీలో మా యూనియన్లు లేవు అన్న భావన మరిచి , చలో బస్సు భవన్ కార్యక్రమంలో అందరూ పాల్గొని ఐక్యత చాటాలని విజ్ఞప్తి చేస్తున్నారు... రిటైర్మెంట్ సోదరులు కూడా అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ప్రచారం చేస్తున్నారు.

## ములుగులో బిఆర్ఎస్ దీక్షా దివాస్ సక్సెస్

స్పెషల్ ఫోకస్ పెట్టిన జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రావు

జిల్లా అధ్యక్షుడికి కేసిఆర్, కేటీఆర్ల అభినందనలు

బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు

ములుగు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్

**ములుగు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముందు వరుసలో ఉన్న మొదటి వ్యక్తి, బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నవంబర్ 27న చేపట్టిన దీకా దివాస్ కార్యక్రమంను గుర్తు చేసుకుంటూ చేపట్టిన కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో సక్సెస్ అయ్యింది. ఈ మేరకు ఆయన ములుగు జిల్లా లోని బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞలు తెలిపారు. ములుగు పట్టణంలో ఎక్కడ చూసినా బిఆర్ఎస్ పార్టీ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలు కట్టడంతో ములుగు అంతా గులాబీ మయమయింది. బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంను కూడా గులాబీ తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కేసిఆర్ చేపట్టిన దీకా దివాస్ కార్యక్రమాన్ని మరోసారి గుర్తు చేశారు. ములుగు జిల్లా నలుమూలల నుండి బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామస్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అయితే ఈ కార్యక్రమాన్ని ములుగు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ముందుండి తమ తోటి నాయకులు, కార్యకర్తలు, యువ నాయకుల సహకారంతో కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేశారు. కాగా దీక్షా దివాస్ కార్యక్రమానికి హాజరై విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో నాణ్యత మైన భోజన వసతి కల్పించాలి...

గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పూగొండ్వాన సంక్షేమ పరిషత్నెం ప్రతాప్.

వాజేడు ప్రభాత వార్త

గిరిజన విద్య వసతి గృహంలో రోజురోజుకీ భోజన వసతిలో నాణ్యత లోపిస్తుందని దీని వలన విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ అన్నారు. వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ యువతతో సమావేశమైన పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకి విద్యార్థి వసతి గృహంలో విద్యావ్యవస్థతోపాటు భోజన వసతి కూడా కుంటుపడుతుందని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలో అనేక చోట్ల ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. అదే విషయంగా వెంకటాపురం వాజేడు మండలాల్లో వార్డెన్లు తగిన జాగ్రత్తలు తీసుకొని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనలు జరగడం కేవలం అధికారుల నిర్లక్ష్యంతోనే అని ఆయన ఆరోపించారు.ఐటీడీప ప్రాజెక్ట్ అధికారి గిరిజన హాస్టల్ లో పర్యటించి వాళ్ళ వసతులపై హారా తీయాలని ఆయన డిమాండ్ చేశారు. వాజేడు వెంకటాపురం మండలాలను ఐటిడిప ప్రాజెక్టు అధికారి సందర్శించి వాళ్ళ బాగోగులు తెలుసుకొని ఆదివాసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యతమైన భోజనాన్ని కూడా అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి యువత పూనెం వర ప్రసాద్, గోటే వంశీ, పర్శికా అనిల్ ,కారం రాజబాబు,తదితరులు పాల్గొన్నారు..

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆ వ్యాధి నిర్మూలన సాధ్యమవుతుందని ఎస్ఆర్ కళాశాల చైర్మన్ కొయ్యడి సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులచే ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో చైర్మన్ కొయ్యడి సనత్‌కుమార్ విద్యార్థులచే సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఒకరికంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల రక్తమార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజీల వల్ల, ఎయిడ్స్ అనే వ్యాధి సక్రమిస్తుందని కాబట్టి అందరు హెచ్ఐవి, ఎయిడ్స్ గుర్తించి అవగాహన కలిగి ఉండాలన్నారు. తదనంతరం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎయిడ్స్‌పై విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం




ఆఫీసర్, లయన్స్ ప్రవీణ్, కళాశాల లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, రమేష్‌కుమార్, దేవ్‌సింగ్, సునీత, షారోన్, సూరయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో....**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఐఎంఏ అండ్ వరంగల్ రోడ్ వాకర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఐఎంఏ వరంగల్ రోడ్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. జయుడు, డా. పి. గోపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎయిడ్స్ మహమ్మారిని మనమందరం బాధ్యతగా తీసుకొని దీనిని తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రోడ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్, గీతంజలి చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ ఎయిడ్స్ భారిన పడకుండా యువతను అదేవిధంగా ప్రతి ఒక్కరిని నివారణ జరిగే విధంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీజీ స్కూల్ శివాణి పబ్లిక్ స్కూలు ఎస్ఆర్ ఒకేషనల్ కాలేజ్ అంగన్‌వాడి నాయకురాల్లు, డా. మోహన్‌రావు, మనోజ్‌లాల్, ఉదయ్‌సింగ్, రవిక్రిష్ణ, ప్రమోద్, భారతి, ఉజ్వల, సుజాతరాణి, నవత శీతల్, రామ్‌రాజ్, వీరారెడ్డి, భాస్కర్, ప్రేమ్‌సాగర్, శ్రీకాంత్, కర్నాకర్‌రెడ్డి, వెంకట్, శ్రీనివాస్, గోపి, రాజు, బద్రి, శ్రీను, సురేష్ వివిధ హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూలు యూనిఫామ్ కుట్టు పనిని మేరు సంఘాలకే ఇవ్వాలి

నెక్కొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ప్రభుత్వం స్కూలు యూనిఫామ్ కుట్టు పనిని మేరు సంఘాలకే ఇవ్వాలని వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ అన్నారు. మేరు సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం ఎల్లంబజార్‌లోని మేరు భవన్(శ్రీరామ మేరు భజన మందిరం)లో జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ మేరు కులస్తులు చాలా బీదరికంలో ఉన్నారని, తమ కులవృత్తి అయిన టైలర్ పనిపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వ స్కూల్ యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాల ద్వారా మేరు కులస్తులకే ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేరు కులస్తులు టైలర్ పనిలో కంటి సమస్యలు ఎదుర్కొంటున్నందున 50 సంవత్సరాలు నండిన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని, నిరుపేద మేరు కులస్తులకు ప్రభుత్వం జుకీ పెద్ద మేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని, మేరు కులాన్ని




బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. వరంగల్‌లోని టెక్స్టైల్ పార్కులో మేరు కులస్తులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మేరు టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, వరంగల్ జిల్లాలో మేరు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మేరు సంఘం ముఖ్య సలహాదారులుగా సంఘం రాజయ్య, స్వామి, బోలకొండ రవితేజ, గట్ల నాగేశ్వర్‌రావు, జిల్లా లీగల్ అడ్వైజర్ రాయబారపు బిక్షపతిని నియమించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మేరు సంఘం ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరిస్వామి, ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, నందగిరి రజినీకాంత్, పెండ్యాల శ్రీధర్, కార్యదర్శులు గట్ల కృష్ణ, సంఘ సంజీవ, రామగిరి యాదగిరి, అడప నరసింహరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కర్రె రవీందర్, రామగిరి గురునాథ్, సోమ శివకుమార్, వరంగల్ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒడపల్లి వీరన్న, గూడూరు బాలాజీ, వరంగల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమ మధూకర్, బొల్లకొండ కృష్ణ, మహిళా కోశాధికారి సోమ లక్ష్మి, వరంగల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సుధాకర్, కర్రె వాసుదేవ్, ఒడపల్లి ప్రభాకర్, ఒడపల్లి సర్వేశ్వర్, సోమ అశోక్, నోముల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా స్నేహనగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మోటం రవి, కార్యదర్శి చింతల రమేష్, గౌరవ అధ్యక్షులు బొల్ల స్వామి, గిన్నె ఐలయ్య, నాయిని సతీష్, మంద మల్లేష్, కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.





**ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో....**

పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పొన్న మొగిళి ముదిరాజ్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ సానబోయిన రాజ్‌కుమార్, వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ సోమన్న, హనుమకొండ జిల్లా చైత్ర మోటర్ బూన మల్లేశం, వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జింకుల కొమ్మాలు, కీసరి వెంకటేశ్వర్లు, తూటి శ్రీనివాస్, పెండ్యాల సదానందం, బొల్ల స్వామి, ఈర్ల నర్సింహ, రాములు, పెండ్యాల బిక్షపతి, అల్లి రాజు, స్వామి, వేమ పెండ్యాల మునేందర్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే బంగారం ఇస్తామంటూ ఘరాణ మోసం

### -అధిక వడ్డీ ఆశచూపి కోట్లలో కుచ్చుటోపి

### -లబోదిబో మంటున్న బాధితులు

బయ్యారం,డిసెంబర్1,ప్రభాతవార్త:



తక్కువ ధరకే బంగారం ఇస్తానని నమ్మబలికి ప్రజలకు కోట్లలో కుచ్చుటోపి పెట్టిన సంఘటన బయ్యారంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండాకు చెందిన గుగులోతు మహేష్ మహిళలకు తక్కువ ధరకే బంగారం విక్రయించి వ్యాపారం చేస్తున్నట్లు నమ్మబలికాడు. మండలంలోని కొత్తపేట, గంధంపల్లి, సంతులాల్‌పోడు తండాతో పాటు పలు గ్రామాల్లో అధిక వడ్డీ చెల్లిస్తానని అధికమొత్తంలో అప్పులు తీసుకున్నాడు. మొదట్లో సక్రమంగా చెల్లించగా ప్రజలు నమ్మి మరికొంత మంది డబ్బులు అప్పుగా ఇచ్చారు. ఇలా కోట్లలో వసూలు చేశాడు. తీసుకున్న నగదుతో మహేష్ ఉడాయించాడు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. డబ్బులు ఇచ్చిన వారిలో ఉపాధ్యాయులు, పోలీస్, ఫారెస్ట్ కుటుంబాలు సైతం ఉన్నట్లు సమాచారం. అధిక వడ్డీ ఆశతో ఒక్కొక్కరు 40నుండి 80లక్షల వరకు ఇచ్చినట్లు తెలుస్తుంది. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట డబ్బులు ఇచ్చిన వారు, మధ్యవర్తి ఉన్న వ్యక్తులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం గమనార్హం.

## తనిఖీల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాల దొంగనిందితుడు అరెస్టు

### మోటార్ సైకిళ్ళు రికవరీపోలీసులను అభినందించిన సీపీ.. డిసిపి.. వరంగల్ ఏసిపి

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్



వరంగల్ నగరంలో మట్టెవాడ పోలీసులు ఎస్సై లచ్చయ్య ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారు జామున సుమారు 5 గంటల ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. మట్టెవాడ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా వంగరి బాలరాజు హీరో హోండా పైన్ వాహనం పై అనుమానాస్పదంగా కనిపించగా అతని వాహనం తనిఖీ చేయగా ఆ బండికి సరైన పత్రాలు లేకపోవడంతో అతను దొంగ బండిని నడుపుతున్నట్లు నిర్ధారించుకొని అతని అదుపులోకి తీసుకొని విచారించగా వరంగల్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నాలుగు మోటర్ సైకిళ్లను దొంగతనం చేసినట్టుగా ఆ నిందితుడు ఒప్పుకున్నాడు. దొంగిలించిన మోటార్ సైకిల్ లను పలు ప్రాంతాల్లో అమ్ముకానికి పక్కా కార్యాచరణ చేయగా అట్టి నాలుగు హీరో హోండా కు సంబంధించిన మోటార్ సైకిల్ ల ను పోలీసులు రికవరీ చేయడం జరిగిందని మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడి తో పాటు వాహనాలను రికవరీ చేసిన మట్టెవాడ పోలీసులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.. డిసిపి తో పాటు వరంగల్ ఏసీపి నందిరాం నాయక్ అభినందించారు.

## మలిదశ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కృష్ణయ్యకు ఘన నివాళి

ప్రభాతవార్త,రేగొండ :

తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ కు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ విగ్రహం వద్ద ముదిరాజ్ జిల్లా యువజన అధ్యక్షులు మారబోయిన ధనుంజయ అమరవీరుడు కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎస్సై ఎన్ సందీప్ కుమార్, కానిస్టేబుల్ జక్కుల శ్రీధర్ లు అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మారబోయిన ధనుంజయ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బ్యూటీని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పిం బమ్మ తిరుపతి, సంతోష్, సుధాకర్, రాజయ్య, , రవి, ప్రవీణ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు

**ప్రతిపక్షాలపై దాడులకే**

**ప్రాముఖ్యత ఇస్తున్న వైనం**

**చేయూత పేరుతో దగా చేసిన**

**చరిత్ర కాంగ్రెస్‌దే..**

**అన్ని వర్గాలను మోసం చేసిన**

**ఘనత రేవంత్ సర్కార్‌దే**

**రేవంత్ సర్కార్‌లో గురుకులాల**

**నమ్మకం సన్నగిల్లుతోంది..**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

*మహాదేవపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త*



గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో చేయూత పేరుతో వృద్ధులను మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లోభాగంగా మహాదేవ పూర్ మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం మహాదేవ్ పూర్ లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చేయూత పేరుతో 4000 రూపాయలు నెలవారి ఫింఛను ఇస్తామని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. నాలుగు వేలు కాదు 2016 లు సక్రమంగా ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే వృద్దులను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్‌లో ప్రజలు తిరుగుబాటు చేయడం మూలంగానే ప్రభుత్వం తగ్గిందని ఆయన తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, ప్రకాష్, మనోహార్, కేదారి గీతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ

**ప్రమాద భీమా చెక్కు పంపిణీ**

**మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధూకర్**

*మల్హర్ రావు, డిసెంబర్ 1, ప్రభాతవార్త*



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దుద్దిల్ల నిశాంత్ ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన 200000 రూపాయల చెక్కును బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు ఆదివారం మంథని పట్టణంలోని రాజాగృహా లో బి ఆర్ ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నిశాంత్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఆపద సమయంలో కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

*మల్హర్ రావు,డిసెంబర్ 01, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల మరియు మల్లారం,పెద్దతుండ్ల సబ్ స్టేషన్ల పరిధిలో సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు విద్యుత్ పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని కాటారం ఏ డి ఈ డి నాగరాజు మరియు కొయ్యూరు సబ్ ఇంజనీర్ శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొయ్యూరు నుండి మొదలుకొని 33కేవీ లైన్ లో చెట్లు తొలగింపు మరియు మరమత్తుల దృష్ట్యా అంతరాయం కలుగుతుంది అని వినియోగదారులు గమనించి సహకరించగలరని విద్యుత్ అధికారులు కోరారు.

## దళిత బంధు ధర్మ యుద్ధం మహాసభ కరపత్రాల విడుదల

*మల్హర్ రావు, డిసెంబర్01, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఆదివారం దళిత బంధు ధర్మ యుద్ధం మహాసభ కరపత్రాలను మండల ప్రధాన కార్యదర్శి పులి రామన్న, ప్రచార కార్యదర్శి మంథని సమ్మయ్య తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ లో జరగబోయే మహాసభకు ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకి అతీతంగా హాజరై దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని మరియు ఎస్సీ బిసి బందు ప్రవేశపెట్టాలన డిమాండ్ ను ప్రభుత్వానికి చేరేలా సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సలహాదారు మంతెన సమ్మయ్య, బండి రాజయ్య ,రావుల మొగిలి(కొవ్వాడ), జంజర్ల మహేందర్ మరియు దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ప్రజా పాలన విజయోత్సవ..సంబరాల్లో భాగం**

*మల్హర్‌రావు, డిసెంబర్01, ప్రభాతవార్త*



మండలంలో వివిధ ఉన్నత పాఠశాలలో ఎనిమిది నుండి పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా ఆదివారం రెన్యువల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై మండల విద్యాధికారి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీకి మండల వ్యాప్తంగా 29 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో మల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న కే.వర్షిని మొదటి బహుమతి గెలుచుకున్నారు.జే. శ్రీనిధి ద్వితీయ బహుమతి మరియు పి. సాత్విక, ఏ. జస్వంత్ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీ మనోహార్‌రావు, మహేష్, సంధ్య ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్స్ నవేందర్, సంపత్ సీఆర్పి సమ్మయ్య, సమత, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని యోధ హాస్పిటల్ ముందు ధర్నా

**25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని**

**ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్**

*భూపాలపల్లి క్రైమ్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



జయశంకర్ జిల్లా కేంద్రంలో వివిధ హాస్పిటల్ లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ అప్పరబి (30) విధులు నిర్వహిస్తుండగా మృతి చెందింది. స్టాఫ్ నర్స్ ఏ కారణం చేత మృతి చెందిందో కారణాలు తెలియాల్సి ఉంది. 24 గంటలు గడుస్తున్న మృతురాలి కుటుంబం పట్ల యాజమాన్యం కనీసం సానుభూతి ప్రకటించడం లేదనీ మృతురాలి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం హాస్పిటల్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు అక్కడికి చేరుకొని ధర్నా నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## బీసీల చైతన్యంతోనే రాజ్యాధికారం

**ఓటు అనే వజ్రాయుదాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**రిటైర్డ్ ఐఏఎస్ అధికారిటీ చిరంజీవులు**

*భూపాలపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త*



బీసీ ల చైతన్యంతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని దానికి ఓటూ అనే వజ్రాయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ మేధావు లఫోరమ్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు అన్నారు. ఆదివారం బీసీలురాజ్యాధికారం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బీసీ సంఘం నాయకుడు డా. దాసరి కిరణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిదిగా చిరంజీవులు హాజరై మాట్లాడారు. బీసీ మేధావు లఫోరమ్ ఉద్దేశ్యం బీసీలను గ్రామస్థాయిలో చైతన్యపరచడమేనని స్పష్టం చేశారు. బీసీలలో 134 కులాలను జాగృతం చేసి ఐక్యంగా ఉండేలా ప్రణాళికబద్దంగా ముందుకు వెళతామని అన్నారు. అలాగే బీసీ సమస్య లను మాట్లాడదానికి చట్టసభల్లో ఎక్కువ మంది ఉండాలని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 119 అసెంబ్లీ సీట్లలో కేవలం 19 మంది మాత్రమే ఉన్నారని, కేంద్రంలో 65 మంది ఐఏఎస్ లు ప్రధానమంత్రి కార్యాలయంలో ఉండగా ముగ్గురే బీసీలు ఉండడం దారుణమని అన్నారు. అందుకే దేశంలో రాష్ట్రంలో కులగణన చేయాలని డిమాండ్ చేశామన్నారు. ఇది విజయవంతమైతే బీసీలకు 42 శాతం సీట్లు పెరుగుతాయని, జనాభాలో 4 శాతమున్న అగ్ర వర్ణాలు 10శాతం రిజర్వేషన్లు పొందితే, 42 శాతమున్న బీసీ లకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. అందుకే బీసీలు చైతన్యం కావడమే కాకుండా ఐక్యంగా ఉండేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

## హైదరాబాద్ కు తరలి వెళ్లిన మాలమహానాడు నాయకులు

**ప్రభాతవార్త, రేగొండ :** మాల మహానాడు నాయకులు తలపెట్టిన హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన సభకు మండలంలోని మాలలు తరలి వెళ్లా రు. ఆదివారం ఉమ్మడి రేగొండ మండలం నుంచి సుమారు 500 మంది మాలలు ప్రత్యేక వాహనాలలో హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ కు తరలి వెళ్లినట్లు జాతీయ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పసుల అశోక్, రేగొండ మండల అధ్యక్షులు మండల తిరుపతి, గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు పసుల రాకేష్, నాయకులు ముద్దు మల్ల సమ్మయ్య, ముద్దమల్ల రవి, పత్తి తిరుపతి, గంజి రజనీకాంత్, మద్దెల రమేష్, పొన్నగంటి అశోక్, పొన్నగంటి తిరుపతి, గుండల శంకర్, సాధన పెల్లి సురేష్, మద్దెల రజనీకాంత్, దాసరి రాజేందర్, ముద్దమల సునీల్, ఎలబ్రి సూర్యం, మేకల బిక్షపతి, ముద్రమల రమేష్, బండారి చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*పర్వతగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన విజయోత్సవాలు సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మండల శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో దేశాభివృద్ధిలో రైతు పాత్ర, సీనియర్స్ విభాగంలో ఒక వేళనే ముఖ్యమంత్రిని అయితే అనే అంశాల మీద పోటీ పరీక్షలు నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను బి.హారిక, జడ్జిహెచ్ఎస్ పర్వతగిరి, ఎల్చరణ్చౌహాన్, ఆర్డిఎఫ్ కల్లెడ అర్షం సహస్ర, లయోలా హైస్కూల్, జూనియర్ విభాగంలో ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసుగా ఎండి యాశీరుద్దీన్, జడ్పిహెచ్ఎస్ కొంకపాక ఆకుతోట నవ్య, కేజీబీవీ ఏ.శ్రీనిధి, ఆర్డీఎఫన కల్లెడ గెలుచుకున్నారు. విజేతలను బహుమతులను మండల విద్యాశాఖ అధికారి జీ.లింగారెడ్డి అందజేశారు.



ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విజేతలు జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాల శంభునిపేటలో జరిగే పోటీలతో పాల్గొనవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యక్షుడు ఏ.బిక్షపతి, పాక రమేష్బాబు, బిక్షపతి, డాక్టర్ మడత భాస్కర్, ఎమ్మార్సీ సీఈవో జయరాజ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హలో బీసీ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 ప్రభాతవార్త :*

కేయూ మొదటిగేటు వద్ద హలో బీసీ ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిస్కరణ చేయడం జరిగింది. కేయూ బీసీ విద్యార్థి సంఘం పక్షాన ఆరెగంటి నాగరాజు మాట్లాడుతూ బీసీ డిమాండ్ సాధన కోసం డిసెంబరు 5న మహాధర్నా కార్యక్రమం ఉంటుందని, అదేవిధంగా 6వ తేదీన ఢిల్లిలో అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తాఅన్నారు. బీజేపీ పార్టీకి అగ్ర వర్ణాల మీద ఉన్న ప్రేమ బీసీల పైన కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు లేదని చెప్పి మేము ప్రశ్నిస్తున్నామన్నారు. ఈడబ్ల్యుఎస్ తీసుకొచ్చి బీసీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రాకుండా చే ప్రభుత్వం బీజేపీ పార్టీ అన్నారు. కేంద్రంలో బీసీ జనగణన ప్రభుత్వం వెంటనే చేపట్టి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో కేయూ రీసెర్చ్ స్కాలర్స్ బండినాగరాజు, శ్రీకాంత్, అభిరామ్, బి.నాగరాజు, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుదగాని మధు, వంశీ, శ్రీనివాస్, జగదీష్, సన్ని, మురళి, రోహిత్, తరుణ్, వెంకటేశ్, శ్రీధర్, నితిన్, మహేష్, శివాజి, మహేందర్, పృథ్వి పాల్గొన్నారు.



# సింహగర్జనకు భారీగా తరలిన మాలలు

*హసన్ పర్తి, డిసెంబరు 01, ప్రభాతవార్త.*

మాదిగల రిజర్వేషన్ లో ఏబిసిడి ల వర్గీకరణను వ్యతిరేకిస్తూ, తలపెట్టిన మాలల సింహ గర్జన మహాసభకు హసన్ పర్తి మండలం నుండి భారీగా మాలలు తరలి వెళ్లారు. ఆదివారం ఉదయం స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్ ఆధ్వర్యంలో బయలుదేరారు అనంతరం ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ వ్యక్తిగత ప్రయోజనాలకు కులంలో చిచ్చుపెట్టి విభజించే పాలిస్తున్నాడని, తెలివైన మాదిగల ఎవరు వర్గీకరణను ఒప్పుకోవడం తెలిపారు. మాలల ఏకైక లక్ష్యం అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరగటం. ఇందుకోసం ఎస్సి,, ఎస్టి, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారం రావడానికి నిరంతరం పోరాడుతామని తెలిపారు. రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ జరగదనే విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వా లను బలి చేయడానికి, వర్గీకరణ నిర్ణ యం తీసుకోవడం జరిగిం దని గుర్తు చేశాడు. సిం హగర్జనకు వెళ్ళిన వారిలో చుక్క ప్రభాకర్, పోతురాజు మల్లికార్జున్, పోతరాజు కుమారస్వామి, గరిగే శ్రీనివాస్, పోతరాజు ప్రవీణ్, పోతరాజు లక్ష్మీనారాయణ, పోతరాజు గణేష్, పప్పుల సురేందర్, పోతరాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# 60 లక్షల మంది బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకి ఆప్తుడు

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

*డిసెంబర్ 1 ప్రభాతవార్త బాలసముద్రం :*

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి గారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు, శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ సభాపక్ష నేత, ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి గారు, మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ గారు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ... మన అధినేత కేసీఆర్ గారికి వెన్నంటి నడిచి, పార్టీకి సుదీర్ కాలం సేవలందించిన మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు పార్టీకి శ్రీనివాస్ రెడ్డి గారు 20 ఏళ్ల పాటు సేవలందించినందుకు పార్టీ ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు శ్రీనివాస్ రెడ్డి గారు తొలి, మలిదశ ఉద్యమకారుడని అన్నారు ప్రభుత్వ ఉద్యోగిగా, తెలంగాణ భవన్ ఇన్చార్జిగా, ఎమ్మెల్సీ గా వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. శ్రీనివాస్ రెడ్డి గారిని పార్టీకి సేవలందించడంలో తోడ్పడిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఓరుగల్లు బిడ్డగా శ్రీనివాస్ రెడ్డి గారు ఉద్యమ వ్యాప్తికి, బీఆర్ఎస్ పార్టీకి ఎంతగానో తోడ్పాటునందించారని అన్నారు శ్రీనివాస్ రెడ్డి గారు అందించిన సేవలకు కృతజ్ఞతగా మెమోంటో అందించి, శాలువాతో సత్కరించి, పూలమాలవేసి కృతజ్ఞతలు తెలిపారు



# అమరవీరుడు పోలీస్ క్రిష్ణయ్యకు నివాళులర్పించిన మాజీ చీఫ్ విప్

*డిసెంబర్ 1, ప్రభాతవార్త బాలసముద్రం :*

తెలంగాణ మలిదశ ఉద్యమ అమర వీరుడు స్వర్గీయ శ్రీ పోలీస్ క్రిష్ణయ్య కు మాజీ చీఫ్ విప్ , బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు నివాళులు అర్పించారు. హనుమకొండ అదాలత్ అమరవీరుల స్తూపం వద్ద పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ సమాజం ఎప్పుడు రుణపడి ఉంటుందని అన్నారు. కృష్ణయ్య గారి కుటుంబానికి బి ఆర్ ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, రామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు కనకరాజ్, కోటేశ్వర్ రావు, నాయకులు శ్రీధర్, మల్లేశం కిట్టు, తదితరులు పాల్గొన్నారు






# సింహగర్జనకు బయల్దేరిన మాలలు

*పర్వతగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం వివిధ గ్రామాల మాలలు మండల కేంద్రానికి చేరుకొని మాల మహానాడు మండల అధ్యక్షుడు మాడుగుల రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలవ ాలలు వేసి సికింద్రబాద్ ఎ జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా, రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే, మాలల ఆత్మగౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం కావడానికి బయల్దేరారు. మాజీ సర్పంచ్ మహేష్, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి చీదురు తిరుపతి, ఉపాధ్యక్షుడు నాగుల కుమారస్వామి, వివిధ గ్రామాల నాయకులు, యువతి యువకులు, మహిళలు, మాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పింగళి ని పరామర్శించిన కడియం

*హసన్ పర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పింగళి సౌదామిని ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం పెంబర్తిలోని వారి స్వగృహానికి చేరుకొని వారి కుమారుడైన పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడిని పరమాశించి, మన ధైర్యాన్ని కలిగించాడు. సౌదామిని చిత్రపటానికి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు. కడియం శ్రీహరి వెంట స్థానిక నాయకులు మల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, హసన్ పర్తి పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి, హసన్ పర్తి మండల పరిషత్ వైస్ చైర్మన్ బండ రత్నాకర్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.



# డాక్టర్, ఫార్మసీస్టుల పాత్ర ప్రధానం

## వివిధ కాలేజీల నుండి 1000 మంది విద్యార్థుల హాజరు.

*హసన్ పర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త.*



రోగులకు సరైన చికిత్స అందించటంలో డాక్టర్లు, ఫార్మసిస్టుల పాత్ర ప్రాధానం అని సెంట్రల్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ కేర్ ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం హంటర్ రోడ్డులో గల మెడికేర్ హాస్పిటల్, తాళ్ళ పద్మావతి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో చైర్మన్ తాళ్ళ మల్లేశం అధ్యక్షతన ఇండస్కన్ పేరుతో అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కేర్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఔషధ రంగంలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని బి ఫార్మసీ, ఫార్మ్ డీ ఉన్నత అవకాశలు లభిస్తాయని అన్నారు. చివరగా ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన బైరీ మీడర్, సార అండర్సన్ , డాక్టర్ షాలక సోమయాజి ఫార్మసీ వర్క్ శాపులు మెడిసిన్ దోసేజీల రీసెర్చి గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా అతిథులకు శాలువా, మేమెంటోలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పిటర్స్ చైర్మన్ నారయణ రెడ్డి, అవినిడా ఇన్నోవేషన్ సీఈవో డాక్టర్ కార్తీక్, మెడికేర్ హాస్పిటల్ డెరైక్టర్ డాక్టర్ చిన్నప్ప రెడ్డి, డాక్టర్ మేఘన, తాళ్ళ పద్మావతి కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, తాళ్ళ వరుణ్, వైష్ణవి, వివిధ ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్ లు, డాక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంపాదనే ముఖ్యం కాదు...ఆరోగ్యం కూడా ముఖ్యం

**నేడు క్రీడలకు అధిక ప్రాధాన్యత.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు, డిసెంబరు 1, ప్రభాతవార్త :ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువకులతో కలిసి 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్స వాల కార్యక్రమాలను తొమ్మిది రోజుల పాటు శాఖల వారీగా నిర్వహించడం జరుగు తుందని, ఆయా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఎంత ఎదిగిన ప్రతిరోజు 24 గంటల సమయంలో ప్రతిరోజు ఉదయం గంటపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఒక గంట పాటు ఆరోగ్య సూత్రాలను పాటించాలని సూచించారు. చిన్నతనం నుండే ఆరోగ్య సూత్రాలను పాటిస్తే వయసు పెరిగిన కొద్ది




ఇలాంటి ఇబ్బందులు ఉండవని, వయస్సు పెరిగిన ప్రతి ఒక్కరిలో కొన్ని అవయవాలు ఆ వ్యక్తికి సహకరించవని అన్నారు. జీవితం అనేది ఒకేసారి ఉంటుందని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు. టూ కే రన్ విజయ వంతం చేసిన అధికారులను కలెక్టర్ అభి నందించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్స వాల కార్య క్రమంలో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై మండల స్థాయిలో ఈ నెల 27 వరకు వ్యాసరచన పోటీలు నిర్వహించి మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 30 వ తేదీన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందనీ, ఈ పోటీలలో ప్రథమ స్థానం



సాధించిన ఎం హర్షిత జడ్.పి.హెచ్.ఎస్ పస్రా, రెండవ స్థానం సాధించిన ఎస్ హర్ష తేజ జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్, మూడవ స్థానం సాధించిన ఎం ఉమారాణి కేజీబీవీ తాడ్వాయి లను రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ములుగు మండల స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, 2కె రన్ లో విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిపిఓ దేవరాజ్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, మండల విద్యాధికారి సామల శ్రీనివాసులు, ఎంపీడీవో రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# లక్నవరం అన్ని కాలువలకు రభీ తైబందీ ప్రకటించాలి

**లక్నవరం చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి.**
**సిల్టు తీసి కాలువలలో ఉన్న మొక్కలను తొలగించాలి**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**
**సామ చంద్రారెడ్డి**

<u>గోవిందరావుపేట ప్రభాతవార్త</u>

ఆదివారం గోవిందరావుపేట లక్నవరం చెరువులో ప్రస్తుతం 30 అడుగుల నీరు నిల్వ ఉన్నందున పూర్తిస్థాయిలో రభీ తైబంది ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో సిపిఐ ఎం కార్యాలయంలో కార్యదర్శి కడారి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైతు సంఘం మండల స్థాయి సమావేశానికి చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో 30 అడుగుల నీరు ఉన్న సమయంలో లక్నవరం ఆయకట్టు కింద పూర్తిస్థాయిలో వరి సాగు చేసుకోవడం జరిగిందని అన్నారు. అధికారులకు అవగాహన లేకపోతే సంబంధిత రైతులను అడిగి వివరాలు తెలుసు కోవచ్చని అన్నారు. లేదా గతంలో పనిచేసిన నీటి సంఘం సభ్యులను కూడా సంప్రదించవచ్చని సూచించారు. వర్షాకాలంలో ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇస్తామన్న ఆశతో సన్న రకాలు సాగు చేసిన రైతులకు నిరాశ మిగిలిందని అన్నారు. ఎకరానికి 15 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని చాలామంది రైతులు దిగుబడి రాక నష్టపోయారని అన్నారు. రైతుల శ్రమను నష్టాన్ని గుర్తించి నీటిపారుదల శాఖ అధికారులు నీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేవిధంగా రభీ తైబంది ప్రకటించాలని అన్నారు. లక్నవరం ఆయకట్టు సాగునీటి కాలువలను పూర్తిస్థాయిలో ఆయకట్టు చివరి భూములకు సైతం నీరందే విధంగా సిల్టు తీసి పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. గోదావరి జలాలతో లక్నవరాన్ని రిజర్వాయర్ గా మారుస్తామన్న వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ మరిచి పోయిందని అన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ లక్నవరం చెరువుకు గోదావరి జలాలు అందిస్తామని అందించలేక పోయిందని కాంగ్రెస్ పార్టీ కూడా అదే దోవలో పయనిస్తుందని అన్నారు. ఇకనైనా శ్రద్ధ పెట్టి గోదావరి జలాలను లక్నవరం చెరువులోకి మళ్లించి ఆయకట్టు రైతుల కలలను సాకారం చేయాలని అన్నారు. గత సంవత్సరం అధికారుల అనాలోచిత నిర్ణయం



వల్ల పంటలు ఎండిపోగా చివరకు మరమ్మత్తుల పేరుతో సుమారు 7 అడుగుల నీటిని మూడు రోజుల పాటు వృధాగా దెయ్యాలవాగులోకి మళ్లించారని అన్నారు. నీటి విలువ ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదని నీటిపారుదల శాఖ అధికారులు ఆ విలువను గుర్తించి రైతులకు అందిం చేందుకు శ్రద్ధ కనబరచాలని అన్నారు. నీటిని వృధా చేయకుండా అన్ని కాలువల పంటలకు నీరందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిసా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు మురళి, మల్లారెడ్డి, రాజేష్, సువర్ణ, రమేష్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చల్వాయి కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర బృందం

## విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త** బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఆదేశాల మేరకు, గోవిందరావు పేట మండలంలోని చల్వాయి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును ఆదివారం నాడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ములుగు జిల్లామాజీ గ్రంథాలయ ఛైర్మన్ పోరిక గోవింద నాయక్, భూక్య జంపన్న, లు మాజీజడ్పీ ఛైర్మన్, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి, గోవింద నాయక్, భూక్య జంపన్న, నాగజ్యోతి లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలల యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చింది. 11 నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం తో దాదాపు 50 మంది గురుకుల విద్యార్థులు కల్తీ ఆహారం తిని ప్రాణాలు కోలుపోతున్నారు. విద్యార్థులను స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ గురుకుల పాఠశాలల యొక్క వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారాయి..మీకు కక్ష ఉంటే మా మీద చూపించండి, కానీ అమాయకులైన విద్యార్థుల మీద చెప్పించకండి అని అన్నారు. గురుకులాల ను, పూర్తిగా తీసివేయాలని కుట్ర పన్ను తున్నారని, ఆవేదన వ్యక్తం చేసి మాట్లాడారు. చల్వాయి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో



విద్యార్థినిలకు దుప్పట్లు లేవని తెలుపగ వెంటనే ఏనుగుల రాకేష్ రెడ్డి చలించి సుమారుగా 100 దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, గ్రామ అధ్యక్షులు నాం పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి బైకని ఓదెలు, అధికార ప్రతినిధి భూరెడ్డి మధు, సీనియర్ నాయకులు బొల్లం ప్రసాద్, కొండ రమేష్, గోదా కనకయ్య, పల్లెపు కుమారు, రాస మల్ల సమ్మయ్య, వడి అశోకు, దున్నపోతుల నాగరాజు, ఎదు ల పోషాలు, ఓట్ల మోహన్, కురుసపల్లి విజయ్, మరియు బి ఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## తాలు పేరుతోని 5, నుండి 10,కిలోలు కట్ చేయడం అన్యాయం

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**



**ములుగు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** ఈనెల 13వ, తేదీన ములుగు జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహ సభలను జయప్రదం చేయడంలో భాగంగా రైతు కల్లాల వద్ద రైతులను కలిసి ఆరపోసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగినది ఆ రైతుల బాధలు వర్ణనాతీతం అన్నారు. ఇప్పటికే వారం రోజుల నుండి ధాన్యం ఆరపోసినా కొనుగోలు చేయడం లో అశ్రద్ధ జరుగుతుంది అన్నారు. తాలు లేకుండా చేసిన ధాన్యాన్ని తరుగు పేరుతో కట్ చేయడం అన్యాయం అన్నారు. అలాగే ఆరు కాలం కష్టపడ్డా గిట్టుబాటు ధరలు మార్కెట్లో దొరుకడం లేదు అన్నారు. అందుకే రైతాంగానికి న్యాయం జరుగాలంటే వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ గారి కమీషన్ సిఫారసులు అమలు చేయడం ఒక్కటే మార్గం అన్నారు. అందుకు నేటి ప్రభుత్వం అంకిత భావంతో క్రుషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజద్ పాష, నాయకులు బోడ రఘు, శ్రీనివాస్, గొర్రె అంకూస్,, సధర్లాల్, దాసు, సమ్మయ్య, చంద్రమోళి, సాంబయ్య, లక్ష్మి, కొమురక్క,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కిష్టయ్య వర్ధంతిని ఘనంగా జరుపుకున్న ముదిరాజులు



**ములుగు, డిసెంబరు 1 ప్రభాతవార్త** :ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ కిష్టయ్య 15 వ వర్ధంతిని ఘనంగా జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బొల్లె దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కానీ డిసెంబర్ 1న పోలీస్ కానిస్టేబుల్ఖిగా పనిచేస్తున్న ముదిరాజ్ ముద్దుబిడ్డ పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ సెల్ టవర్ ఎక్కి తన సర్వీస్ రివాల్వర్ఖి తో జై తెలంగాణ అంటూ నినాదిస్తు కాల్చుకుని తన ఆత్మ బలిదానానికి పాల్పడి, మలిదశ ఉద్యమ తొలి అమరుడిఖిగా పేరుగాంచి ప్రత్యేక ఉద్యమాన్ని ఉద్రిక్తం కావడానికి కారకులయ్యారన్నది నూటికి నూరుపాళ్ళు నిజం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.! ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డా బండ ప్రకాష్ ఆదేశాల మేరకు ఈ రోజు ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు శ్రీ బొల్లు దేవేందర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ మలి దశ ఉద్యమంలో తొలి అమరుడు పుట్టాకొక్కుల క్రిష్టయ్య ముదిరాజు గారికి నివాళులు అర్పించి, 15వ వర్ధంది వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ములుగు రెండవ ఎస్సై లక్ష్మణ్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు శానబోయిన వెంకట మల్లయ్య, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు సాదు రఘు, ముదిరాజ్ మహాసభ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ చిటమట రఘు, మత్స్యశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జుల వెంకన్న, కంబాల రవి ముదిరాజ్, సాదా శంకర్ ముదిరాజ్, ఈర్ల చేరాలు ముదిరాజ్,మామిడి అశోక్ ముదిరాజ్, ఈర్ల మొగిలి ముదిరాజ్, ఈర్ల వెంకటేష్ ముదిరాజ్, కొండబోయిన రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటాపూర్ ఆస్పత్రి సమస్యలను పట్టించుకోరా...?

**ఆస్పత్రి చుట్టూ ప్రహరీగోడ నిర్మించడం మరిచారు**
**త్రాగునీటి సరఫరా లేక బయట తెచ్చుకోవాల్సి వస్తుంది**
**పెరుగుతున్న పేషెంట్లతో అధనపు గదులు లేవు**
**పేషెంట్లకు తగినట్లుగా ఆస్పత్రిని అప్‌డేట్ చేయాలి**

**తాడ్వాయి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:** మండలంలోని కాటాపురంలోగల ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఆస్పత్రి నెలకొల్పినప్పటికీ త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయలేదు. కంటి తుపుడుపుగా బోరు వేసి వదిలేశారు. ఆస్పత్రిలో 10 సంవత్సరాల కాలంగా త్రాగునీటి సమస్య ఉందని తెలిసినప్పటికీ ఇప్పటికీ పట్టింపేలేదు. ఆస్పత్రికి రోగులు మాత్రం గుంపులు గుంపులుగా వస్తున్నారు. రకరకకాల వ్యాధులతో వస్తుంటారు. వైద్యులు, సిబ్బంది దాహం వేస్తే బయట నుండి మిన్రల్ వాటర్‌తెచ్చుకొని కాలాన్ని గడుపుతున్నారు. ఈ విధంగా వైద్యులు, సిబ్బంది,పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా ఆస్పత్రి చుట్టూ ప్రహరీగోడ లేదు.చుట్టుపక్కల ఇళ్లలోని పశువులన్నీ ఆస్పత్రి ఆవరణ లోకి వస్తున్నాయి. వాటితో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ ఆస్పత్రి చిన్న తరహాది కావడం మూలంగా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి 100 సంఖ్యలో పేషెంట్లు వస్తున్నారు. వచ్చిన పేషెంట్లకు తగిన విధంగా బెడ్స్



సరిపోవడం లేదు. కాటాపురం గ్రామం చుట్టూ దామరవాయి, పంబాపురం, గంగారం, నర్సాపురం, అంకంపల్లి గ్రామ పంచాయతీలలోని పలు గ్రామాల మహిళలు, విద్యార్ధులు, రైతులు వందలాది మంది సీజనల్ వ్యాధులు వ్యాపించడంతో ఆస్పత్రికి వస్తున్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రకరకాల జ్వరాలు ప్రబలి ఆస్పత్రికి వస్తుంటారు. వైద్యులు, సిబ్బంది అలసట చెందకుండా వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ ఆస్పత్రిని అప్‌డేట్ చేస్తేనే ప్రజలకు అనుగుణంగా ఉంటుందని పలు గ్రామాల ప్రజా ప్రతి నిధులు, విద్యావేత్తలు, జిల్లా కలెక్టర్ టిఎస్.దివాకరను కోరుతున్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ,**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఆదివారం మంత్రి సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండలంలోని, గోవిందరావు పేట, , బుస్సాపుర్, చల్వాయి, మచ్చాపూర్, దుంపెల్లిగూడెం, బాలాజీనగర్ గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి చెక్కులు రాగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మెరుగైన వైద్యం కోసం మహమ్మద్ ముషారఫ్ 45000రూపాయలు, గోవిందరావుపేట గ్రామం పాయం రాజ్యలక్ష్మి 60,000/ రూపాయలు, బుస్సాపూర్ గ్రామంఅన్నాపురం సదయ్య 16000/ రూపాయలు, చల్వాయి గ్రామం కుమ్మరికుంట్ల సదానందం 25000/ 44,000/ రూపాయలు, మచ్చాపూర్ గ్రామంకె. కీరి 31,000/ రూపాయలు, బాలాజీనగర్ గ్రామంఅజ్మీర శారద 47,500/ రూపాయలు, దుంపెల్లిగూడెం గ్రామంరుద్రారపు రాజశేఖర్ (14,000/) రూపాయలు, చల్వాయి గ్రామంమొత్తం రూపాయలు 2,82,500/ సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యాయిఅయ్యాయని, లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు



పాశం మాధవ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన రవి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, సీనియర్ నాయకులు బొనగానీ సారయ్య, తండా కృష్ణ, జుమ్మిలాల్, గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, పాడియా రాజు, వాసం బాబు, వాసం కన్నయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు


*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*



ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంఈవో కొయ్యడ మల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు "" పునరుత్పాదక వనరులు" అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ వ్యాస రచన పోటీల్లో సీనియర్ విభాగం నుండి కె . రాకేష్, రెండవ బహుమతి కె. బన్నీ, మూడవ బహుమతి ఎ. మనోజ్‌లు గెలుపొందడం జరిగింది. జూనియర్ విభాగం నుండి మొదటి బహుమతి పి. విక్కీ, రెండవ బహుమతి డి. బద్రినాథ్, మూడవ బహుమతి డి. శ్రీమంత్‌లు గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ఏటూర్‌నాగారం గ్రామ పంచాయతీ సిబ్బంది సర్వ వెంకన్న, దయాకర్, లక్ష్మీనారాయణ మరియు జెడ్పి హెచ్‌ఎస్ ఏటూర్‌నాగారం పాఠశాల హెడ్ మాస్టర్ వాసం సాంబ శివరావు, సీఆర్‌పిలు శ్రీధర్‌నాయక్, సత్యారావు, ఎస్సీ హాస్టల్ సిబ్బంది వార్డెన్ ప్రశాంత్, ఎంపెల్లి ఎల్లయ్య, సరోజల చేతుల మీదుగా బహమతులు ప్రధానం చేశారు. ఈ సందదర్భంగా మండల విద్యాశాఖ అధికారి మల్లయ్య గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*



ఏటూర్‌నాగారం గ్రామానికి చెందిన కొండగొర్ల ముత్తయ్యకు బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ. 27 వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆదివారం దజేయడం జరిగిందని ఆ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ తెలిపారు. కొండగొర్ల ముత్తయ్య ఇటీవల అనారోగ్యానికి గురవగా, మెరుగైన వైద్యం కోసం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా అట్టి విషయమై ములుగు జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు (లక్ష్మణ్‌బాబు),ములుగు జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి,మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్‌ల చొరవతో ఈ చెక్కు మంజూరు కావడం జరిగిందని మంజూరైన రూ. 27 వేలు చెక్కును బాధితుడు కొండగొర్ల ముత్తయ్యకు అందజేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, వావిలాల రాంబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, గార ఆనంద్, బట్టు రమేష్; పాలకుర్తి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన యస్.ఐ

**కర్ణరావుని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి డా.శబరిష్ ఐపిఎస్**

**ములుగు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** ములుగు పోలీస్ స్టేషన్లో యస్.ఐగా పనిచేస్తున్న ఎం కర్ణరావుని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖ లో 41 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు డి.ఎస్.పి రవీందర్, ములుగు సీఐ శంకర్ ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు ఎస్సై లక్ష్మారెడ్డి సిబ్బంది మరియు పదవి విరామం పొందుతున్న అధికారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రజాపాలన విజయోత్సవాలపై కళాకారుల ప్రదర్శన

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు , జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి డి పి ఆర్ ఓ ఎండి రఫీ ముద్దీన్, ఆధ్వర్యంలో కళాబృందం ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి, నవంబర్ 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా మండలంలోని బాలాజీనగర్, రాఘవపట్నం, మోట్ల గూడెం, గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు.ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్విని పరుచుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాలు కళా యాత్ర పైన 6 గ్యారంటీల పైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ఎలా ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రఫీ ముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్,బొడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు, చీరలు, బట్టలు పంపిణీ



**వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :** వెంకటాపురం మండలంలోని మల్లాపురం కర్రీవని గుప్ప గ్రామంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి మర్రి లక్ష్మా రెడ్డి కాలేజ్ నుండి బీటెక్ విద్యార్థులు సర్వీస్ టూ మాన్ కైండ్ అనే సంస్థ ద్వారా వెంకటాపురం మండలం లోని మల్లాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలు 50 మందికి పైగా దుప్పట్లు, చీరలు, చిన్నపిల్లలకి పేద వారికి వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాయం రమణ, చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, అమ్మ ఫౌండేషన్ తరుపున కుర్సం లవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి స్వచ్ఛంద సంస్థలకు విద్యార్థులకు మన ఏజెన్సీ ఏరియాలో చేసిన కార్యక్రమాలకు చేయూత ఫౌండేషన్ తరపునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## వారానికి ఆరు కోడిగుడ్లు ఆరు అరటి పనులు ఇస్తున్నారు

**జా కారం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు**

**ములుగు డిసెంబర్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల జాకారంలో 40 మే చార్జెస్ పెంచిన తర్వాత గతంలో వారానికి మూడుసార్లు కోడిగుడ్లు మూడుసార్లు అరటి పనులు ఇచ్చేవారు కానీ ప్రస్తుతం వారానికి ఆరుసార్లు కోడిగుడ్లు ఆరుసార్లు అరటి పనులు ఇస్తున్నారు అలాగే పాలు గతంలో 100మిల్లీ లీటర్లు ఒక్కొక్క విద్యార్థికి ఇచ్చేవారు కానీ ప్రస్తుతం దాన్ని పెంచి ఒక్కో విద్యార్థికి 150 మిల్లి లీటర్ల పాలు ఇస్తున్నారు.



# పట్టపగలే యదేచ్ఛగా అక్రమ ఇసుక దందా

**-ఒక్కొ ట్రాక్టర్‌కు 4500నుండి5వేల వరకు వసూలు**

**-పట్టించుకొని సంబంధిత అధికారులు**

*బయ్యారం,డిసెంబర్1,ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలో పట్టపగలే యదెచ్ఛగా అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. మండలంలోని సత్యనారాయణ పురం సరిహద్దు గల అలిగేరు నుండి అక్రమార్కులు ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు నిఘా పెట్టకపోవడంతో దనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పట్టపగలే మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు అక్రమ ఇసుక తరలిస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కులు ఇసుకను డంప్‌లుగా చేసుకొని ఒక ట్రాక్టర్ ఇసుక సుమారు 4500 నుండి 5వేల వరకు విక్రయిస్తూన్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ ఇసుక లాభసాటి వ్యాపారంగా మారడంతో గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్‌లకు నెంబర్ ప్లేట్లు తీసేసి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక దందాను అడ్డుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ఇసుక వాడకుండానే కల్వర్టు నిర్మాణం

**-నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్**

**-పర్యవేక్షణ చేయని ఆర్ అండ్ బి అధికారులు**

*బయ్యారం,డిసెంబర్1,ప్రభాతవార్త:*

ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లోపంతో ఒ కాంట్రాక్టర్ కల్వర్టు నిర్మాణంలో ఇసుక ఉపయోగించకుండా నాణ్యతా ప్రమాణాలకు తూట్లు పొడుస్తున్నాడు. మండలంలోని శోక్లతండా నుండి బయ్యారం మెయిన్ రోడ్డు వరకు బిటి రోడ్డు విస్తరణలో భాగంగా పెత్తాలగడ్డ నుండి బయ్యారం మద్యలో నిర్మించే కల్వర్టు నిర్మాణంలో గుత్తెదారు ఇసుక వాడకుండా స్టోన్ డస్ట్‌తో నాసిరకంగా కల్వర్టును నిర్మిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. నాసిరకం డస్ట్‌తో సిమెంట్ కలిపి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కల్వర్టును నిర్మిస్తున్నారని అంటున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకుండా కాంట్రాక్టర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.







# ఆశ్రమ పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-మెనూ ప్రకారం భోజనం అందించాలి**

**-కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త:*

జిల్లాకేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలను శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని డైనింగ్‌హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్స్, టాయిలెట్స్‌తో పాటు సీసీ కెమెరాల పనితీరను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వసతి గృహాల్లో నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటశాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం విద్యార్థులను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. రాత్రి వేళల్లో క్రిమికీటకాలు, విషసర్పాలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వారి వెంట అధికారులు ఉన్నారు.



# గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు రక్షణ కరువు

**-పట్టించుకొని హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్1,ప్రభాతవార్త:*

పట్టణంలోని స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు రక్షణ కరువైందని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ఆరోపించారు. ఆదివారం హాస్టల్‌ను సందర్శించి మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం రాత్రి సమయంలో వసతి గృహంలోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించగా విద్యార్థినిలు భయబ్రాంతులకు గురైయ్యారని ఆ సమయంలో వార్డెన్ అందుబాటులో లేకపోవడం బాధాకరం అన్నారు. విద్యార్థినిలకు నిత్యం అందుబాటులో ఉండాల్సి న వార్డెన్ సమయపాలన పాటించకుండా ఇష్టాను రీతిలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మెనూ ప్రకారం భోజనం అందించడంలేదని వాపోయారు. సంబందిత జిల్లా అధికారులు పూర్తి విచారణ చేపట్టి హాస్టల్ వార్డెన్‌ను ఆమెకు సహకరిస్తున్న ఆమెను భర్తపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎల్‌హెచ్‌పిఎస్ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు



చేపడుతామన్నారు. ఆయన వెంట వాసునాయక్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్లాటినం జూబ్లీ హైస్కూల్ 70వ వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి**

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

వరంగల్ నగరం 27వ డివిజన్ అబ్బనికుంట పరిధిలోని ప్లాటినం జూబ్లీ హైస్కూల్ 70 వ వార్షికోత్స వ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, విద్య సంస్థ చైర్మన్ శిరాజ్ వస్థాని సి ఈ ఓ ఫరాద్ మర్చంట్ హెడ్ ఆఫ్ అకాడమిక్ త్రిషా సేన్ రీజినల్ హెడ్ గుజరాత్ ఇక్బాల్ సమా, తదితరులు పాల్గొన్నారు.





# వీరభద్రుని దర్శించుకున్న కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి

**మండల అభివృద్ధికి సహకరిస్తా కూడా చైర్మన్**

*భీమదేవరపల్లి డిసెంబర్ ప్రభాతవార్త:*

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్రుని కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం రోజున కూడా చైర్మన్ ను మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కూడా చైర్మన్ వీరభద్రునికి కోడే మొక్కులు సమర్పించి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి గత ప్రభుత్వం సహకరించలేదని అన్ని



రకాలుగాఅభివృద్ధికి పూర్తి సహకరిస్తారని వీరభద్రులు సాక్షిగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య మాజీ జెడ్పిటిసి అశోక్ ముఖర్జీ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి ఆదరి రవీందర్ మాజీ ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ సత్యనారాయణ రెడ్డి కొడకండ్ల సుదర్శన్ రెడ్డియువ కాంగ్రెస్ నేతలు గజ్జల రమేష్ నరేందర్ గౌడ్ గజ్జల సురేష్ భాస్కర్ రెడ్డి జక్కుల అనిల్ యాదవ్ మహిళా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిదురాల స్వరూప బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదపాక శారద స్రవంతి కవంపల్లి స్వర్ణలత రమాదేవి అన్నపూర్ణ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో డెవలప్మెంట్ ప్రోగ్రాం

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో వరంగల్ 24వ డివిజన్ లోని మట్టేవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టేట్ స్ట్రీట్ కంపెనీ ఉద్యోగులు స్కూల్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం పాఠశాల గోడలకు పెయింటింగ్ వేసిన ఉద్యోగులు..వాలంటీర్స్ పిల్లలకు డెవలప్మెంట్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు పెయింటింగ్ వేసిన ఉద్యోగులను స్థానిక పెద్దలు డివిజన్ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ స్ట్రీట్ కంపెనీ వాలంటీర్స్ హరీశ్, నిరుపమ, రాహుల్, యూత్ ఫర్ సేవ కోఆర్డినేటర్స్ సునీల్, మల్లికార్జున్, విశాల్, రాజు, సునీత.. పాల్గొన్నారు.





# సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

## హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి
## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మొదటి రోజు డిసెంబరు ఒకటో తేదీన వరంగల్లోని కాశీబుగ్గ జంక్షన్ నుండి ఓ సిటి స్టేడియం వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. కాశిబుగ్గ జంక్షన్ నుండి ఓసిటి మైదానం వరకు సాగిన 2కె రన్ ర్యాలీలో కలెక్టర్, జిల్లా అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. వరంగల్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.ఇటీవల ప్యారాలింపిక్స్ గేమ్స్ లో మన జిల్లాకు చెందిన జివాంజి దీప్తి అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించారని గుర్తు చేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సత్యవాణి, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రెటరీ కైలాష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వెంకన్న, సెక్రటరీ రఘువీర్, ధనరాజ్, కోచ్ లు, పిఈటీలు, క్రీడాకారులు, టీఎస్ ఎస్ కళాకారులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ , తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎయిడ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని ఎయిడ్స్ అవగాహన పోస్టర్స్ ఆవిష్కరించిన అనంతరం ప్రసం గించారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రధాన ద్వారమ్ నుండి ఐఎంఏ హాల్ వరంగల్ వరకు ర్యాలీని నిర్వహించడం జరిగినది. అనంతరం కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎయిడ్స్ అసురక్షిత లైంగిక సంపర్కం ద్వారా, కలుషితమైన సూదులు సిరంజిల ద్వారా, కలుషితమైన రక్తాన్ని మరొక్కరికి ఎక్కించడం ద్వారా ,హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వచ్చునని అన్నారు. వివిధ వ్యాధుల ద్వారా మరణించే వారి గణాంకాల ప్రకారం కన్న ఎయిడ్స్ వ్యాధి వల్ల మరణించే వారి సంఖ్య చాలా తక్కువని తెలిపారు . ప్రజలలో వైద్య ఆరోగ్యశాఖ, ఎన్జీవోలు కీలకమైన సేవలందిస్తున్నారని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ఎయిడ్స్ పై చర్చించుకోని అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రజలలో చైతన్యం కలిగితే ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోకనే అవసరమే ఉండదని ఆకాంక్షించారు.






**ఎయిడ్స్ సేవలపై ప్రగతి నివేదిక**

డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న ఎయిడ్స్ సేవలపై ప్రగతి నివేదిక వివరించారు. ఈ సంవత్సరం" కలెక్టివ్ యాక్షన్ సస్టేన్ తోపాటు ఎక్సెలరేట్ హెచ్ఐవి ప్రోగ్రెస్" నినాదమును తెలుపుతూ జిల్లాలో ఐసిటిసి కేంద్రాలు మూడు, తల్లి నుండి హెచ్ఐవి పిల్లలకు సోకకుండా చేసే కేంద్రము ఒకటి ,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎయిడ్స్ పై అవగాహన నిర్ధారణ చేయబడునని తెలిపినారు. ఏఆర్టీ కేంద్రం, లింకు ఎఆర్టి కేంద్రాలు, సపోర్ట్ కేంద్రాలు ద్వారా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందిస్తున్నామని తెలిపినారు. రక్తనిధి కేంద్రాలు మూడు పనిచేస్తున్నాయని 2023 24 సంవత్సరములలో 31, 688 వ్యక్తులకు హెచ్ఐవి రక్త పరీక్షలు చేయగా 493 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగినది ,13022మందికి గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి రక్త పరీక్షలు చేయగా ఏడు మందికి హెచ్ఐవి ఉన్నట్లు నిర్ధారించామని, ఏప్రిల్ 2024 నుండి అక్టోబర్ 2024 వరకు 19900 మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించగా 262 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగినదని .గర్భిణీ స్త్రీలకు 11210 మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం అయినదని, జిల్లాలోని ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ లలో డాక్టర్లకు హెచ్ఐవి టెస్టింగ్ మరియు హెచ్ఐవి ప్రాముఖ్యత గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. జిల్లా కలెక్టర్, మరియు జిల్లా న్యాయ సేవ సంస్థ సహకారముతో హెచ్ఐవి పాజిటివ్ కలిగిన వ్యక్తులకు 10 కిలోల బియ్యం ఇవ్వడం జరుగుచున్నది .కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్ఐవి , టిబి ,బ్లడ్ డొనేషన్ పై అవగాహన నిర్వహించి వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగినదని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆహ్వానితులు ఎయిడ్స్ పై ప్రసంగించి, అందరూ ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎయిడ్స్ నిర్మూలన కార్యక్రమంలో ఉన్నతమైన సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ మోహన్, సింగ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ సూర్య ప్రకాష్ ,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ అన్వర్, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఎయిడ్స్ జిల్లా కోఆర్డినేటర్ మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , ఎన్జీవోస్ సర్వోదయ శాంత రాజు, ఆర్డిఎంఎం ఈశ్వర్, మేరీ విజయ, మైగ్రేడ్స్ గోవర్ధన్, డీఆర్పి ముస్తాక్, ట్రక్కర్స్ నవ్య , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సిపి

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఆదివారం పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐలు ఐలయ్య, రాజేందర్,



యం.డి వలీ, దేవిడ్, ఏ.ఎస్.ఐ.లు వెంకట కృష్ణా రావు, దామోదర్ చారి, చాంద్ పాషా, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి లను పోలీస్ కమిషనర్ శాలువాలు పూలమాలలతో వారిని ఘనంగా సత్కరించడంతో పాటు వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కొసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని. పదవీవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో కూడా సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపిలు రవి,సురేష్ కుమార్, ఏసిపి సురేంద్ర, ఆర్.ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, శ్రీనివాస్ తో పాటు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాపై దురుసుగా ప్రవర్తించడం ఖండిస్తున్న:
### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐల య్య

భీమదేవరపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త:

కొత్తకొండ వీరభద్ర ఆలయంలో నాపై దురుసుగా ప్రవర్తించడం ఖండిస్తున్నాను అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య ఆగ్రహ వ్యక్తం చేశారు. ఆదివారం రోజున ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూకూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి వీరభద్ర ఆలయాన్ని దర్శించుకునే క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆహ్వానించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించే ముందు ఆలయంలో ప్రవేశించిన తర్వాత కూడా చైర్మన్ తో ఉండగా నాపై మండల యువజన కాంగ్రెస్ నాయకుడు నరేందర్ గౌడ్ దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ గజ్జల రమేష్ కాంతారావు పొన్నాల మురళి చిట్కూరి అనిల్ సదానందం జక్కుల అనిల్ తదితరులు పాల్గొన్నారు



# 11న పాతబీటుబజార్‌లో అయ్యప్పస్వామి మహాపడిపూజ

*జనగామ కల్చరల్, డిసెంబరు1 ప్రభాతవార్త :* ఈనెల 11న (బుధవారం) శరణం శబరీశా భక్తబృందం జనగామ వారి ఆధ్వర్యంలో పాతబీటు బజారులో అయ్యప్పస్వామి మహాపడిపూజ ఉందని గురుస్వామి నల్లనాగుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియచేశారు. బ్రహ్మశ్రీ ఎ.జి.వాసుదేవన్ నంబూద్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈనెల 11న బుధవారం సాయంత్రం 6.15గంటలకు నిర్వహించే అయ్యప్పస్వామి మహాపడిపూజ శబరిమల మాజీ మేల్‌శాంతి బ్రహ్మశ్రీ పరమేశ్వరన్ నంబూద్రిచే నిర్వహించనున్నట్లు, అలాగే కళామామని, హరివరాసనం అవార్డు గ్రహీత శ్రీ వీరమణిరాజు భక్తిగాన గంధర్వ అభిషేక్‌రాజు పాల్గొంటారని తెలిపారు. పడిపూజ సాయంత్రం 6.15గంటలకు పూజ ప్రారంభమవుతుందని, రాత్రి 10.15గంటలకు పడిహారతి, తీర్థప్రసాద వినియోగం, అల్పాహార విందు ఉంటుందన్నారు. అత్యంత వైభవోపేతంగా నిర్వహించు ఈ పడిపూజ కార్యక్రమానికి స్వాములు భక్తులు అందరు అధికసంఖ్యలో సకాలంలో విచ్చేసి అయ్యప్పస్వామి వారి కృపాకటాక్షాలు పొందగలరని కోరారు. కార్యక్రమం శరణం శబరీశా భక్త బృందం ఏ.కె.శేఖర్ గురుస్వామి, పి.శ్రీనివాస్ గురుస్వామి, జి.బాలరాజు గురుస్వామి, కె.మధు గురుస్వామి, కె.సతీష్ గురుస్వామి, సిహెచ్.మాధవ్ గురుస్వామి, కె.వి.ప్రసాద్ గురుస్వామి, వి.శ్రీనివాస్ గురుస్వామి, ఉపేందర్‌లచే నిర్వహించే అయ్యప్పపడిపూజకు స్వాములు, భక్తులు అందరు పాల్గొనాలని కోరారు.

జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## విద్యుద్దీపాలంకరణలో కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాలు

*జనగామ, డిసెంబరు1 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, అలాగే అన్ని మండల కార్యాలయాలు, విద్యుద్దీపాలతో ముస్తాబయ్యాయి. ఈ క్రమంలో అన్ని కార్యాలయాలు విద్యుద్దీపాలకరణంతో కాంతులీనుతున్నాయి.

## శ్రీ వాసవి సేవాసంస్థ ఆధ్వర్యంలో మహా అన్నదానం

*రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :*



శ్రీ వాసవి సేవాసంస్థ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో అమావాస్య సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు, మాజీ జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్, జిల్లా యువజన సంఘం యూత్ కోశాధికారి గందె లిరిన్, బచ్చు శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, దుద్దిల్ల రాజేందర్, మంచూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య సేవలు మరువలేనివి

*రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :*



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య సేవలు మరువలేనివని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముప్పిడి మల్లేశ్, మడికంటి మధు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నీల ఆగయ్య యూత్ అధ్యక్షుడు దుస్స పరశురాములు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ కిష్టయ్య 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు మొగిలి భిక్షపతి, బోయిని కృష్ణ, దాసరి సాయి, పిట్టల ఎల్లయ్య, కట్ట రాజేష్, పుట్టల విష్ణు, వెంకన్న పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

*రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :*



కబడ్డీ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, రానున్న రోజుల్లో కబడ్డీకి మంచి రోజులు వస్తాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని నిడిగొండ గ్రామంలో సెయింట్ పీటర్ ఫౌండేషన్ హైస్కూల్‌లో సీనియర్ మహిళల సెలక్షన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సెలక్షన్ అయిన వారికి సోమవారం నుంచి కోచింగ్ క్యాంప్ కోచింగ్ తీసుకున్న క్రీడాకారులు ఈనెల 7నుంచి 10వరకు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. స్టేట్ జాయింట్ సెక్రటరీ తోటకూరి గట్టయ్య, జిల్లా కోశాధికారి ఏదునూరి ఉప్పలయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, సుధాకర్, అన్నెపు కుమార్, రాజన్న, చందర్, రాజు, అనిత, రేణుక, సురేష్, సాంబరాజు పాల్గొన్నారు.

## మహాసభకు బయలుదేరిన మాల శ్రేణులు

*తరిగొప్పుల, డిసెంబరు1 ప్రభాతవార్త :*



సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరగబోయే మాల మహా పాదయాత్ర ముగింపుసభకు మండల అధ్యక్షుడు సనాది పోషయ్య, గ్రామ అధ్యక్షుడు ఎండబట్ల రవి ఆధ్వర్యంలో మండలకేంద్రం నుంచి ఆదివారం బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ సారథ్యంలో ఒకజాతి ఐక్యతకోసం భద్రాచలంలో ప్రారంభమైన మాలల మహాపాదయాత్ర వేలాది గ్రామాల మీదుగా లక్షలాది మాల జాతి ప్రజలను చైతన్యపరుస్తూ సంఘటితం చేస్తూ సాగిందని, ఈ మహా పాదయాత్ర ముగింపు సభ విజయవంతం చేయడం కొరకు భారీ ఎత్తున కులసంఘంతో కలిసి వెళ్లుతున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కావున రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ ప్రక్రియ నిలిపివేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన వారి వివరాలను ఎస్సీ ఉపకులాల వారిగా విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గునిగంటి రాజు, గునిగంటి యాదగిరి, మంచినీళ్ల ప్రభాకర్, పుతూరు దావిద్, పోచమ్మల మోహన్, గునిగంటి బలరాం, నవీన్, రాజేందర్, శంబయ్య, సనాది శ్రీనివాస్, గునిగంటి శ్రీను పాల్గొన్నారు.

## బీఎన్‌ఆర్‌కెఎస్ పట్టణ అధ్యక్షులుగా కిష్టయ్య

*బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట భవన నిర్మాణ రంగాల కార్మికసంఘం పట్టణ అధ్యక్షులుగా గంధమాల కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాగిరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల నరేష్, సహాయ కార్యదర్శిగా ఇరుగు మహేందర్, కోశాధికారిగా కుక్కుడాల పాండురంగం, ఆర్గనైజర్‌గా గుడ్ల మనోహర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కిష్టయ్య మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ ముందుండి పరిష్కరిస్తానని, వెల్ఫేర్ బోర్డును ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అమలుపరచాలని 50సంవత్సరాలు నిండిన కార్మికుడికి రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని కార్మికుల బ్రతుకున్నంత వరకు కార్డును కొనసాగించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దునాగయ్య, అల్వాల ఎల్లయ్య, కుకుడాల పుల్లయ్య, అల్వాల నాగరాజు, రాగిరి మురళి, గంధమాల జంపయ్య, టేకులపల్లి సంపత్, కర్రె రవికుమార్, సిద్దులు, కేశయ్య, కిషన్, జంధ్యాల ఉపేందర్ పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు నాయకుల అమరత్వం తీరని లోటు

*కురవి,డిసెంబర్1,ప్రభాతవార్త:*

సిపిఐ రాష్ట్ర నాయకులు బాల మల్లేష్, పోటు ప్రసాద్‌ల అమరత్వం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై విద్యార్థి, యువజన రంగాల్లో అనేక పోరాటాలకు సారద్యం వహించి పార్టీ రాష్ట్ర నాయకులుగా ఎదిగి సిపిఐ బలోపేతానికి ఏనలేని కృషి చేశారన్నారు. వారి మరణం పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కరణం రాజన్న, సమ్మయ్య, వెంకన్న, రమేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :*



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలస్థాయిలో ఆదివారం ఉదయం 10గంటలకు మండల విద్యా వనరుల కేంద్రం బచ్చన్నపేటలో హైస్కూల్ విద్యార్థులకు రెన్వనేబల్ ఎనర్జీ అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :*



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం డీసీసీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట తాళ్లచెరువు, చింతలకుంట, గుడిచెరువుకు నీళ్లు నింపడంకోసం కొడ్వటూరు, బసిరెడ్డిపల్లి మధ్యలో దెబ్బతిన్న కాలువను మరమ్మతు కాంగ్రెస్‌పార్టీ నాయకులు దగ్గరుండి పరిశీలించి పనులు చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి హాయంలో వ్యవసాయ అభివృద్ధి ధ్యేయంగా రైతులకు ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ రుణమాఫీ, రైతుభరోసా పంటకు బోనస్, రైతు బీమా, ప్రతిపంటకు మద్దతు ధర కల్పిస్తూ వ్యవసాయ అభివృద్ధికి సీఎం రైతన్నలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సీఎం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతిస్తూ ప్రత్యేక దృష్టి సారించడంపట్ల దేశంలోనే వరి ధాన్యం పంట దిగుబడిలో రాష్ట్రం నంబర్ వన్‌గా ముందున్నదని తెలిపారు. సన్నవరి ధాన్యంకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం రైతన్నకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజాప్రతనిధి వేముల వెంకట్‌గౌడ్, సీనియర్‌నాయకుడు జంగిటి విద్యానాథ్, నాయకులు కరుణాకర్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, ఎద్దు హరికృష్ణ, వొద్ది వెంకటయ్య, నీల రమేష్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, కంటెం కరుణాకర్, రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 18వ అన్న ప్రసాద వితరణ మహోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా చేతుల మీదుగ ప్రత్యేక పూజా కార్యక్రమాలు మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. అన్నదాతల ప్రసాద వితరణ దాతలుగా తుమ్మ రజిత-రమేషన దంపతుల కుమారుడు సాయికిరణ్ జన్మదినం సందర్భంగా అమావాస్య శ్రీ భద్రకాళి అన్నపూర్ణ అన్నప్రసాద వితరణ సమితి, ముదుగుల భవ్య నరేష్ దర్శన్ సాయి జన్మదినం, శేషగిరిరావు శేషాందమ్మ సాయిరెడ్డిపల్లి నివాసితులు బ్రాహ్మణపల్లి సునీత సుమన్ వివాహ దినోత్సవం సందర్భంగా, బంచీనీళ్ల సరోజన సోమయ్య దంపతుల కుమారుడు భార్గవ కృష్ణ జన్మదినం సందర్భంగా మదనపల్లి రమాదేవి సత్యనారాయణ కొండపర్తి రామకృష్ణ రవికుమార్, బైరబోయిన రాణి అయిరేష్



ఖానాపురం నివాసితులుగా నూతన వస్త్రాలు స్వీకరించి దేవాలయ వంటశాల బృందం లక్ష్మి గోపీ సుమన్‌ల బృందం తయారు చేసిన నైవేద్యం శిరస్సుపై స్వీకరించి ఆలయ ఆవరణంలో పదునెట్టాంబడి యందు స్వామివారి విగ్రహానికి జ్యోతులు వెలిగిస్తూ ఆలయ అర్చకులు ఫ్రాన్స్, శివ తివారీల పూజ నినాదాలతో దాతల నామగోత్రాలతో పూజలు నిర్వహించగా 18 మెట్లపడి జ్యోతులు వెలిగిస్తూ నైవేద్యం స్వామివారికి ఆరగింపు చేయగా మంగళహారతి అక్షింతల ప్రదక్షిణలో స్వామివారి కృపకు పాత్రులు అయి ఆశీర్వాదం తీసుకొని మాలధర స్వాములకు భక్తులకి స్వామివారి నైవేద్యం అన్నప్రసాదం వితరణ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నేడు సోమవారం ఉదయం 10.30కి పుష్పాభిషేకం దివ్యపడిపూజ దాతలు మాల సుజాత, కనకయ్య దంపతుల కుమారులు రవి సరిత కుటుంబ బంధుమిత్రులను ఆశీర్వదిస్తూ సమయపాలన పడిపూజ విజయవంతం చేయాలని మాలధర స్వాములని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య తదితర భక్తులు, అయ్యప్ప మాలదార గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## టీజీపీఎస్ చైర్మన్‌గా బుర్ర వెంకటేశంగౌడ్ నియామకం

నెక్కొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



టీజీపీఎస్ చైర్మన్‌గా సీనియర్ ఏఏఎస్ అధికారి బుర్రా వెంకటేశంగౌడ్ నియామకం పట్ల సర్దార్ సర్వాయి పాపన్న మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు కారింగుల సురేష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వెంకటేశంగౌడ్ ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖల్లో విధులను నిర్వహిస్తూ మంచి అధికారికగా గుర్తింపు పొందారన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకటేశంగౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించి బీసీలకు గుర్తింపు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు కక్కెర్ల రాధిక, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌గౌడ్, నెక్కొండ గౌడ సంఘం అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్యగౌడ్, గడ్డం ఆనందంగౌడ్, కుదురు సాంబయ్యగౌడ్ పాల్గొన్నారు.

## విజయోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలు

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ప్రజావిజయోత్సవాలు మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 15 పాఠశాలల నుండి 110 మంది పిల్లలు పాల్గొన్నారు. మీరే సీఎం అయితే ఏం చేస్తారు ఇందులో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. దీని నుండి మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి ప్రకటించారు. దేశాభివృద్ధిలో రైతుల పాత్ర ఇందులో 5, 6, 7వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వీరి నుండి మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి ప్రకటించారు. ఇందులో ఎంఇవో కొర్ర సారయ్య, ముదురు రమేష్, గోపాల్‌రావు, నందగోపాల్, సురేష్, జెట్టి రవి, ఎంఆర్‌సి సిబ్బంది, మండల వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాల మహానాడు సింహ గర్జనకు తరలివెల్లిన మాల నాయకులు

నెక్కొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో జరిగే మాల సింహగర్జనకు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న మాల సోదరీ సోదరులు భారీగా తరలివెళ్లారు. నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ నేపథ్యంలో మాల మహానాడు జిల్లా నాయకులు బక్కి అశోక్, జర్నలిస్టు పోనుకంటి స్వామి, మండల కన్వీనర్ కారు కర్ణాకర్ మాట్లాడుతూ దళితుల యొక్క వర్గీకరణ పేరిట కొన్ని దళిత సంఘాలు దళితుల మధ్య ఐక్యతను చెడగొడుతూ వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం దళితుల యొక్క మనోభావాలను తాకట్టుపెట్టి పాకుల దగ్గర మెప్పు పొందడం కోసం దళితుల వర్గీకరణ పేరిట చేస్తున్న ప్రక్రియను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలల దళిత వర్గీకరణ వ్యతిరేకిస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా వరంగల్ జిల్లాలో దళితులు ఛలో హైదరాబాద్ కార్యక్రమం కో కన్వీనర్ కంచరదాసు రాజు, భక్కి కుమారస్వామి, బక్కి నరేష్, ముదుసు రమేష్, బేతమల్ల కృష్ణ, పొనకంటి అంజయ్య, సంపత్, పసుల అశోక్, కంకణాల మహేందర్, బక్కి రాజశేఖర్, దాసరి సురేందర్, ఎరుకల పిచ్చయ్య, సుధాకర్‌లతో పాటు నాలుగు బస్సులలో మాల సోదరి సోదరులు తరలివెళ్లారు. దీనిలో భాగంగా నెక్కొండ మండల మాల కమిటీ, అన్ని గ్రామాల యొక్క మాలల సభను విజయవంతం చేయడం కోసం హైదరాబాద్ బయలుదేరడం జరిగిందన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక డివిజన్ అధ్యక్షులుగా సంగం మహేందర్ ఎన్నిక

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక డివిజన్ అధ్యక్షులుగా సంగం మహేందర్ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మధ్యకాల రాంబాబు తెలిపారు. ఆదివారం ఇందుకు సంబం దిచిన నియామకపత్రాన్ని ఆయనకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమం 2001లో నర్సంపేట ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ మండలాలు తిరిగి తెలంగాణ సాధన కొరకు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని 13 సంవత్సరాల ఉద్యమం నడిపారని 10 సంవత్సరాల ప్రజాపరిపాలన తిరిగి సంవత్సర పరిపాలన మొత్తం 24 సంవత్సరాలు ఉద్యమంలో ఉండి ఉద్యమం కోసం పనిచేశారని అయితే నాటి ప్రభుత్వము నేటి ప్రభుత్వం ఉద్యమకారులకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని రానున్న ఎలక్షన్స్‌లో ఉద్యమకారులకు గ్రామపంచాయతీలలో 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉద్యమకారులను ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలని కనీసం దీనితోనైనా కూడా ఉద్యమకారులు 24 సంవత్సరాలు తెలంగాణ కోసం పనిచేసిన సంతృప్తి లభిస్తుందని నేటి ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలని పట్టణాల్లో గ్రామాల్లో ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలుచుకుంటే ఉద్యమకారులకు ఏమైనా చేయవచ్చునని కాని నాటి నేటి ప్రభుత్వాలు రాష్ట్రం వచ్చాక వారి యొక్క విధానాలనే చూసుకుంటున్నారని ఇప్పటికైనా నేటి ప్రభుత్వం ఉద్యమకారులు గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు తవుటు రమేష్ కొర్ర గవరసింగ్, సర్వేశ్వరరావు, జాన్న శ్రీను ప్రభాకర్, మిట్టగడుపుల రవి, బంగారు జన్ను కనకయ్య, సాంబరాతి మల్లేష్, మిట్టపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నల్లబెల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



విద్యార్థులు ఏకాగ్రతతో కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు ముక్కా రమేష్ పేర్కొన్నారు. మండలంలోని నందిగామ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలకు లక్ష రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింట్ పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం లైబ్రరీకి సంబంధించిన పుస్తకాలతో పాటు సైన్స్ ల్యాబ్ పరికరాలను టేబుళ్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముక్కా రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ లక్ష్యసాధన వైపు వెళ్లాలంటే కష్టపడి ఇష్టంగా విద్యను అభ్యసించి ఏకాగ్రతతో ముందుకు సాగినప్పుడే సఫలీకృతం అవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని దీనికి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరం అధిరోహించి చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు ఉన్న ఊరికి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం లక్ష రూపాయల విలువ చేసే కంప్యూటర్ పరికరాలు లైబ్రరీకి సంబంధించినపుస్తకాలను పాఠశాలకు అందజేశారు. ఇంతటి ఆర్థిక సహాయం అందించి విద్యార్థులను ప్రోత్సహించే విధంగా కమ్యూనిటీ ఎడ్యుకేషన్ పేరుతో కంప్యూటర్ పరికరాలను లైబ్రరీకి సంబంధించిన పుస్తకాలను అందించిన దాతలను ప్రధానోపాధ్యాయుడితో పాటు సహ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సంస్థ సభ్యులు ముక్కా శ్రీనివాస్, వీరేశలింగం, ఎఏపిసి చైర్మన్ గాజుల పాటి శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగికి ఘనంగా వీడ్కోలు

చెన్నారావుపేట డిసెంబర్1 ప్రభాత వార్త
చెన్నారావుపేట మండల కేంద్రంలోని బ్యాంకు ఉద్యోగికి ఘనంగా వీడ్కోల సన్మానం నిర్వహించారు స్థానిక ఎస్ బి ఐ బ్యాంకులో క్యాష్ ఆఫీసర్గా నవనీత్ చారి విధులు నిర్వహిస్తున్నారు కాగా క్యాషియర్ రఘునాథపల్లి మండలంలోని బ్యాంకుకు కి బదిలీ అయ్యారు. ఈ మేరకు బదిలీ అయిన సందర్భంగా బ్యాంకు మేనేజర్ మోహన్ కాంత్ ఆధ్వర్యంలో తోటి ఉద్యోగులు శాలువాలతో సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కట్ట స్వామి, ఉద్యోగులు శిరీష,



దేవేందర్, వీరాచారి, రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# పేదోడి కష్టం నా వృత్తి

**నియోజకవర్గ సమస్యలే నా వ్యాపారం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) : పే జోడి కష్టం తన వృత్తి, నియోజకవర్గ సమస్యలే తన వ్యాపారమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. విద్యుత్తు సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ వ్యాప్తంగా ఓ డితల, నైన్ పాక, కల్లెక్టరేట్, నవాబుపేట, ధర్మరావుపల్లి, గ్రామాలలో విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మండలంలోని నైన్ పాక గ్రామంలో రూ1.10 కోట్ల నిధులతో నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు. అనంత రం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడా రు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. వరి కోలువపల్లి రైతులు భూ సమస్య చేత సతమతమవుతున్నారని, భూములు ఉన్నప్పటికీ ప్రభుత్వ సహాయం పొందలేక, కనీసం ఇన్సూరెన్స్ అవకాశాలు లేకుండా గత పాలకులు చేశారని స్థానికేతరులకు కాకుండా అర్హులైన లబ్ధిదారులకు 100 రోజుల్లో భూ సమస్యను పరిష్కరించి, పట్టాలు పంపిణీ చేస్తామని హామీ అనంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టిన వివరాలను వరి కోలిపల్లి గ్రామంలో మిగతా 500 ఎకరాల భూమిలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుచేసి మహిళలు ఆర్థిక పురోగతి చెందేందుకు దానిపై అన్ని హక్కులు కల్పిస్తామని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా 124



చెరువులకు గండ్లు పడి కట్టలు తెగిపోయిన గత ప్రభుత్వం అధికారులు పట్టించుకోకుండా పోయారని మండిపడ్డారు. మో రంచపల్లి గ్రామం జల ప్రళయంలో మునిగిపోయిందని ఆరుగురు వ్యక్తులు గల్లంతయి మృత్యువాత పడ్డారని , సుమారు 200 పశువులు కొట్టుకుపోయిన విషయాన్ని గుర్తు చేశారు. గత పాలకులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి రాగానే తెగిపోయిన చెరువులకు మరమ్మత్తుల కోసం రూ 29.70 కోట్ల నిధులతో మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. మొరంచపల్లి రైతులను , ప్రజలను ఆదుకోవడానికి కుటుంబానికి రూ 15 వేలు చెల్లించి ,ఇంటికి ఒక గేదెను ఇవ్వడం జరిగిందని అన్నారు. మృతిచెందిన కుటుంబాలకు రూ ఐదు లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించడం జరిగిందని తెలిపారు. విద్యాభివృద్ధి కోసం రూ176 కోట్ల నిధులతో ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ లను గాంధీనగర్ గుట్టలపై నిర్మించబోతున్నట్లు చెప్పారు. అలాగే 60 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మిర్చి నుండి ఆయిల్ తీసే ఇండస్ట్రీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమాన్ని 10 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి నిరూపించిందని పునరుద్ఘాటించారు. ఇచ్చిన హామీ మేరకు దేశంలోని ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులు బ్యాంకుల ద్వారా తీసుకున్న అప్పులనుండి రుణ విముక్తులను చేసి ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. 18 వేల కోట్ల రుణాలను రైతులకు తిరిగి ఇప్పించడం జరిగిందని స్పష్టం చేశారు. రూ రెండు లక్షల వరకు, దాటిన , వివిధ సమస్యలతో రుణమాఫీ కానీ 3 లక్షల మంది రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి ఆదుకుంటుందని అన్నారు. ఏ ప్రభుత్వాలు చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని, అమలుపరుస్తుందని చెప్పారు. పది నెలల్లో 53 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరూపించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక , ఉపాధి లేక నిరుద్యోగులు అనేకమంది ఆత్మహత్యలు చేసుకుని మృతి చెందారని మండిపడ్డారు. 18, వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 70 మంది భక్తులు మృతి చెంది తే. వారి కుటుంబాలు రోడ్డున పడ్డారని అప్పటి ప్రభుత్వం మృతుల కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి ని పాతరేసి అక్రమాలకు తావు లేకుండా సుపరిపాలనను అందిస్తున్నారని స్పష్టం చేశారు. ఇందిరమ్మ పథకంలో ప్రతి నిరుపేదకు దశలవారీగా పక్కా గృహాలు మంజూరి చేయడం అవుతుందని అన్నారు. విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. అభివృద్ధి ,సంక్షేమం కోసం పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## ఇంటలెక్చువల్ ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం

భూపాలపల్లి, డిసెంబర్ 1, (ప్రభాతవార్త) :



ఇంటలెక్చువల్ ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మరియు ఫోరం సభ్యులు హాజరవ్వడం జరిగింది భూపాలపల్లి లో వివిధ కుల సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు రైతు సంఘ నాయకులు మేధావులు డాక్టర్లు టీచర్లు మరియు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావడం జరిగింది ప్రతి సభ్యుడు మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని గడపగడప బీసీ నినాదాన్ని తీసుకెళ్లాలని దామాషా ప్రకారం బీసీలకు సంబంధించిన ప్రతి ఒక్కటి దక్కాలని స్థానిక సంస్థ ఎన్నికలలో ఎక్కడ బీసీలు పోటీ చేసిన వారికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఢిల్లీలో అతి త్వరలోనే బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతున్నందుటన జిల్లా నుండి పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు తీన్మార్ మల్లన్న టీం నుండి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మరియు టీం లో ఉన్న బీసీ సభ్యులతో కలిసి చిరంజీవియులు గారిని కలవడం జరిగింది తప్పకుండా ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతుంది పూర్తిస్థాయిలో పనిచేస్తామని రవి పటేల్ చెప్పడం జరిగింది .

### కార్యకర్త నుంచి జిల్లా అధ్యక్షుడిగా

# రాజకీయంలో ఎదుగుతున్న యువ నాయకుడు

**సర్పంచ్ గా గ్రామానికి ఎన్నో సేవలు**

**జిల్లా అధ్యక్ష పదవికే వన్నెతెచ్చిన ఆ**

**నాయకుడి వెంటే యువత**

ప్రభాతవార్త,రేగొండ : ఆయన ఒక సాధారణ కార్యకర్త. రాజకీయంలో తండ్రి నుంచి నేర్చుకున్న ఓనమాలతో బిజెపి కార్యకర్తగా పనిచేశారు. ఆ వెంటనే సర్పంచ్ గా ఎన్నికై గ్రామంలో ఎన్నో సేవలు అందించారు. ఆయన నిబద్ధతను,



చూపుతున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని ఎడునూతుల విజేందర్ రెడ్డి లక్ష్మీదేవి దంపతుల చిన్న కుమారుడు నిషధ రెడ్డి. చిన్ననాటి నుండి ఉన్నత చదువుల వరకు పట్టణాల్లో ఉండి చదివిన గ్రామానికి సేవ చేయాలని లక్ష్యంతో గ్రామానికి చేరుకున్నాడు. తండ్రి ఏడునూతుల విజేందర్ రెడ్డి గ్రామంలో రెండు పర్యాయాలు సర్పంచిగా పనిచేశారు. బిజెపి పార్టీలో కొనసాగిన తండ్రి



కష్టించి పనిచేసే తత్వాన్ని , క్రమశిక్షణను గుర్తించిన బిజెపి అధిష్టానం ఏకంగా జిల్లా అధ్యక్ష పదవి ని అప్పగించింది. అప్పటినుండి ఇక ఆగేదే లేదంటూ ఆ యువ నాయకుడు ఆ పదవికే వన్నె తేస్తున్నాడు. అంచలంచలుగా ఎదుగుతున్న ఆ యువ నాయకుడు ఇప్పుడు జిల్లాలోని యువతకు ఆదర్శమవుతున్నాడు. ఆ యువ నేతను చూసి, అతనితో పని చేయాలని యువకులంతా బిజెపిలోకి చేరేందుకు ఉత్సాహం భావాలను పునికి పుచ్చుకొని అదే బాటలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేపట్టిన తెలంగాణ తిరంగా యాత్ర ద్వారా బిజెపి పార్టీలో చేరారు. అప్పటినుండి నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా బిజెపి పార్టీలోనే కొనసాగుతున్నారు. 2017 నుండి 2023 వరకు భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ కన్వీనర్ గా, 2019 నుండి 2023 వరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా గెలుపొందారు. 2019 నుంచి 2023 వరకు సర్పంచ్ గా పనిచేసిన సమయంలో గ్రామంలో పారిశుధ్య నివారణ చర్యలు, గ్రామ అభివృద్ధి తో పాటు, ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనే ముందుండి పనిచేసేవాడు. సర్పంచి పదవి పూర్తయినప్పటికీ గ్రామానికి సేవ చేస్తూనే వస్తున్నాడు. ఎవరు మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదారుస్తారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అండగా నిలుస్తున్నారు. కరోనా సమయంలో నిరుపేదలకు, కూలీలకు నిత్యావసర సరుకులు ఇచ్చి ఆదుకున్నాడు. రైతు సమస్యలపై స్థానికంగా పోరాటం చేశాడు. నిషిధ రెడ్డి పనితీరును చూసిన బిజెపి రాష్ట్ర పార్టీ 2023లో బిజెపి అధ్యక్ష పదవిని అప్పగించింది. బిజెపి అధ్యక్ష పదవిని చేపట్టిన నిషిధ రెడ్డి జిల్లా వ్యాప్తంగా మండలాల్లో గ్రామాల్లో తిరుగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాడు. ఒక్క గ్రామానికే ఆయన సేవలు పరిమితం కాకుండా, జిల్లావ్యాప్తంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాకు వచ్చిన దేశ ప్రధాని మోడీని కలిశారు. రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తో పాటు, బిజెపి కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలుస్తూ భూపాల పల్లికి కేంద్ర ప్రభుత్వ నిధులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ యువ నేత ఉన్నత పదవులను చేపట్టాలని, పార్టీలో ఉన్నత స్థాయిలోకి చేరుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మృతి చెందిన బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి పరామ ర్శ

ప్రభాతవారతన,రేగొండ :



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ నాయకుని కుటుంబాన్ని తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ, ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పరామర్శించారు. మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మడికంటి మహేందర్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి ఆదివారం గ్రామానికి చేరుకొని మహేందర్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అండగా ఉంటానని, ఆదుకుంటానని ఓదార్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు లెంకల రాజిరెడ్డి, గోవు బిక్షపతి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, అన్నారపు రాజు, గుర్రాల సుమన్ రెడ్డి, బింగి బిక్షపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తిపై దాడి చేసిన విలేకరిపై కేసు

ప్రభాతవార్త, రేగొండ : మద్యం మత్తులో తోటి విలేకరిపై దాడి చేసిన ఓ పత్రిక విలేకరిపై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్ తెలిపారు. వారం రోజుల క్రితం మండల కేంద్రంలో పోచంపల్లి గ్రామానికి చెందిన గంగిరేణి రమేష్ ఫుల్లుగా మద్యం సేవించి పానీపూరి బండి దగ్గర మార్త రాజు పానీ పూరి తింటుండగా అకారణంగా అక్కడికి వచ్చి బూతులు తిడుతూ, కాళ్లతో, చేతులతో చితకబాదాడు. దీంతో మార్తరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రమేష్ పై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్1,ప్రభాతవార్త:

సమగ్ర శిక్షా అభియాన్‌లో కాంట్రాక్ట్ ప్రతిపాదికన గత 15సంవత్సరాలుగా ఆర్ట్, క్రాఫ్ట్, పిఈటిలుగా ఉద్యోగాలు చేస్తున్నామని వెంటనే రెగ్యులర్ చేయాలని ఎస్.ఎస్.ఎ పిటిఐ అధ్యక్షుడు ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా మా జీవితాలు



మారడం లేదన్నారు. గతంలో ధర్నా చేస్తున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామిని మరిచారన్నారు. వెంటనే తమను రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు మినిమం టైం స్కేల్ ఇప్పించాలని లేని యెడల సమ్మెబాట పట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, కోశాధికారి అమరేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## డ్రైనేజీ సమస్యలపై దృష్టి పెట్టాలి

**బాణాల రాజన్న**

మరిపెడ,డిసెంబర్1,ప్రభాతవార్త:



మున్సిపాలిటి పరిధిలోని 15వ వార్డులో డ్రైనేజీ సమస్యలపై మున్సిపాలిటి అధికారులు దృష్టి పెట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాలిటి పరిధిలోని మైనార్టీ కాలనీలో పట్టణ అధ్యక్షుడు దొంతు సోమన్న ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలకులు మరిపెడ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమైయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మున్సిపాలిటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మైనార్టీ కాలనీలో విద్యుత్ దీపాలు, సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. శ్రీరామవిలాస్ బజార్‌లో రాయి చిప్స్ వేసి రోడ్లను గాలికి వదిలేశారని మండిపడ్డారు. డ్రైనేజీ వాటర్ రోడ్డుమీదకు రావడంతో ప్రజలు నడువలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటి అధికారులు అభివృద్ధిపై దృష్టి సారించాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ, వెంకటేశ్వర్లు, యాకుబ్, వీరయ్య, చారి, అక్రమ్, నాగుల్ మీరా, మున్ని, సునిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలి

**-ఎంఈవో అనితాదేవి**

మరిపెడ,డిసెంబర్1,ప్రభాతవార్త:



విద్యార్థిని విద్యార్థులు క్రీడలతో పాటు ఆటపాటల్లో రాణించాలని మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి జి.అనితాదేవి అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మొదటి రోజు విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా మండలస్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఆంగ్ల మాద్యమంలో విద్యా బోధనతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు. ఉచిత పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు ప్రభుత్వం అందజేస్తుందని విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి చేరకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు శశిధర్, రమేష్, ఉపాద్యాయులు లక్ష్మినారాయణ, స్వప్న, సిఆర్‌పిలు శ్రీను, హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధ్యం

మరిపెడ,డిసెంబర్1,ప్రభాతవార్త:



ఐక్య పోరాటాలతోనే కార్మికుల హక్కులు సాదించుకోవచ్చని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంద్ర ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బుర్హాన్‌పురం గ్రామంలో అమీన్‌సాబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల శ్రమ నుండి ప్రభుత్వానికి చెల్లించిన పన్నులను సెస్ రూపంలో కార్మికుల సంక్షేమానికి ఖర్చుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు గుర్తింపు కార్డులను పొందాలని సూచించారు. 50ఏళ్ల దాటిన ప్రతి కార్మికునికి రూ.5వేల పెన్షన్ అందజేయాలని కోరారు. కార్మికశాఖలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని కొంతమంది మద్యవర్తులు నిజమైన లబ్ధిదారులకు అవకాశాలు లేకుండా చేస్తున్నారని నకిలీలను గుర్తించి వారికి కార్డులు జారీ చేయరాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కార్మికుల హక్కులను కాపాడాలని కోరారు. అనంతరం బిసిడబ్ల్యూ సిఐటియు గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. బుర్హాన్‌పురం గ్రామ అధ్యక్షునిగా పోసాని శ్రీనివాస్, కార్యదర్శిగా సోమారపు సైదులు, కోశాధికారిగా గుగ్గిళ్ల గణేష్, ఉపాధ్యక్షులుగా ఉప్పలయ్య, సహాయ కార్యదర్శిగా నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా అమీన్‌సాబ్, మరో 10మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాద్యాయులకు ఇచ్చిన హామిలు అమలు చేయాలి

**-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి**

కురవి,డిసెంబర్1,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉపాద్యాయులకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి కోరారు. ఆదివారం స్థానిక మహబూబ్‌అలీ ప్రాంగాణంలో జరిగిన టిఎస్ యుటిఎఫ్ ఐదవ జిల్లా మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఇచ్చిన హామి మేరకు సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు. 317జీవో ద్వారా స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ కల్పిస్తూ సూపర్‌వైజర్ పోస్టులను నియామకం చేయాలన్నారు. అనంతరం విశిష్ట అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ తాను చేసిన పోరాటాలను పుస్తక రూపంలో తెలియజేయడం జరిగిందని, తనను విమర్శించే వారికి ఈపుస్తకమే సమాదానం అన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసిన ఘనత యుటిఎఫ్‌దే అన్నారు. మరోసారి తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మల్లారెడ్డి, సోమశేఖర్, శ్రీనివాస్, మురళికృష్ణ, యాకుబ్, నామ వెంకటేశ్వర్లు, జనార్ధనాచారి, మంజుల, హరినాయక్, మంగయ్య, వివేక్, రమేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## జాబ్ మేళా

మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త:



జిల్లా ఉపాధి కార్యాలయంలో ఆదర్శ ఆటో మోబైల్స్ ప్రైవేట్ బయ్యారం, డోర్నకల్ , మహబూబాబాద్‌లో అర్హత కలిగిన నిరుద్యోగ స్త్రీ,పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు నేడు జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిప్లొమా, ఐటిఐ మెకానికల్, డిగ్రీ, బిటెక్ ఆపై విద్యార్హతలు కలిగి ఉండి 22-30మద్య వయస్సు కలిగిన స్త్రీ,పురుషులు ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా కలెక్టరేట్‌లోని రూం నెంబర్ 25లో జరిగే జాబ్‌మేళాలో విద్యార్హతల సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8886216661 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

బయ్యారం,డిసెంబర్1,ప్రభాతవార్త:



అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, ఏఐకెఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లులు డిమాండ్ చేశారు. ఆదివారం గంధంపల్లి, కొత్తపేట గ్రామాల్లో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫి కాని రైతులకు వెంటనే రుణమాపి అమలు చేయాలని, అదేవిధంగా రైతుభరోసా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, కృష్ణ, రాముడు, నిరంజన్, సైదులు, వెంకటేశ్వర్లు, వెంకన్న, కృష్ణ, రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్1,ప్రభాతవార్త:



రాష్ట్రం లో అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయాలని ఎస్‌సిఆర్‌పి సొసైటి జాతీయ సలహాదారు గుండాల నర్సయ్య కోరారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు సోమారపు వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన రెండవ విడత దళితబంధు నిధులను విడుదల చేయాలన్నారు. కేంద్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై వెంటనే పార్లమెంట్‌లో చట్టం చేయాలన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు నిధులు మంజూరు చేసి బలోపేతం చేయాలన్నారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుక్కమూడి వెంకన్నను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, మనోహర్, పరంజ్యోతి, చంద్రమౌళి, దండంపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ కమిటీ ఎన్నిక

తొర్రూరు,డిసెంబర్1,ప్రభాతవార్త:



తొర్రూరు మోటారు ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా జీలుకర దామోదర్, గౌరవ అధ్యక్షులుగా మునుకుంట్ల యాకయ్యలు ఎన్నికైయ్యారు. ఉపాధ్యక్షులుగా పొన్నం సంపత్, కోట్ల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా బోయిన మల్లేష్, కార్యదర్శిగా మేకల వెంకన్న, కోశాధికారిగా పెదగాని సమ్మయ్యలు నియామకం అయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జలగం అశోక్, ఏపూరి నాగరాజు, వడ్లకొండ కుమార్ తదితరులు ఉన్నారు. నూతన యూనియన్ ప్రతినిధులను మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మోటారు ఓనర్లు, డ్రైవర్ల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషిచేస్తానని, తన నియామకానికి సహకరించిన ఓనర్లు, డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మాజీ అధ్యక్షుడు వడ్లకొండ కుమార్, భూసాని శ్రీశైలం, ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ విద్యాసామార్థ్యాలను పెంపొందించుకోవాలి

గార్ల, డిసెంబర్1 ప్రభాతవార్త:



పోటీ ప్రపంచంలో పోటీపరీక్షల కోసం తమ విద్యాసామార్థ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో ఆదివారం పునరుద్ధింపదగిన శక్తివనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పరీక్షలను ప్రారంభించారు. పోటిపరీక్షలలో పాల్గొనడం వలన విద్యలో నైపుణ్యాలు, విద్యాసామార్థ్యాలు మెరుగుపడుతాయని, దీంతో పరీక్షల అనే భయం తొలగిపోతాయని, పరీక్షలను నిర్భయంగా రాసే మనోధైర్యం పెరిగి విషయాలపై అవగాహన సామార్థ్యం పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలో ప్రథమస్థానంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని జి.వైశాలి, ద్వితీయ స్థానంలో కస్తూరిబా పాఠశాల విద్యార్థిని డి.అక్షయ, తృతీయ స్థానంలో బిఎస్ఎస్ పాఠశాల విద్యార్థి జి.విష్ణు నిలిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాళోత్ శివనాయక్, జోగయ్య, లోకేష్, జి.భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## సమాచార హక్కుచట్టం 2005 సూచికబోర్డులు ఏర్పాటు చేయాలి

గార్ల, డిసెంబర్1 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయితీ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సమాచార హక్కుచట్టం 2005 గార్లమండల అధ్యక్షులు తేజావత్ తరుణ్ ప్రభుత్వ అధికారులను ప్రతికా ప్రకటనలో కోరారు. భారత రాజ్యాంగ బద్ధమైన వటంఆ సమాచార హక్కు చట్టం 205 సెక్షన్5(1),(2) ప్రకారం మండలంలో, గ్రామస్థాయిలలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సెక్షన్4(4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమాచారాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని, సమాచార హక్కుచట్టం 2005 సెక్షన్4(1),(8) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17 అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. సమాచార హక్కుచట్టం 2005 సెక్షన్26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచారహక్కు చట్టంపై ప్రజలకు శాఖపరమైన అవగాహన కల్పించాలన్నారు.

## విద్యార్థినిలు ఇష్టం తో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వర్**

**ఆశ్రమ పాఠశాలను ఆకస్మికతనికి**

**నిర్వహణపై సంతృప్తి**

చిట్యాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ కళాశాల, పాఠశాలను ఆదివారం తెలంగాణ విద్య మిషన్ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేపట్టారు. కళాశాల, పాఠశాల లోని వంటశాల, స్టోర్ రూమ్ లను సందర్శించి, తనిఖీ చేశారు. భోజన శాలలో విద్యార్థులకు తయారుచే సిన వంటలను పరిశీలించారు. విద్యా బోధన కు సంబంధించిన పలు అంశాలను జూనియర్ కళాశాల విద్యార్థినీలను, పదవ తరగతి విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద విద్యార్థినిల కోసం ప్రభుత్వం చేపట్టే సౌకర్యాలను వివరిస్తూ, విద్యార్థినిలు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని హితవు పలికారు. భవిష్యత్తు అంతా ఆడపిల్లల చేతిలో ఉంటుందని పేర్కొన్నారు. ఉత్తమ కలలు కంటూ , వాటి సహకారానికి కృషి చేయాలని భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం చెప్పిన విషయాలను గుర్తు చేశారు. పిల్లలపై తల్లిదండ్రు లు ఎన్నో కలలు కంటారని, వాటి సహకారానికి విద్యార్థినీలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఉత్తమ దారులను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి అల్పాహారం చేశారు. పాఠశాల, కళాశాల నిర్వహణపై విద్యా కమిషన్ సభ్యుడు విశ్వేశ్వర్ సంతృప్తి వ్యక్తం చేసి, ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి నీ అభినందించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎస్సీ డెవలప్మెంట్ అధికారిని, బిసి డెవలప్మెంట్ అధికారిని లు సునీత, శైలజ, ఆశ్రమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మండల యువజన కమిటీ ఎన్నిక

**అధ్యక్ష, కార్యదర్శులుగా బొజ్జం ప్రవీణ్, సాదు నగేష్**

ప్రభాతవార్త,రేగొండ :





తెలంగాణ ముదిరాజ్ మహా సభ మండ ల యువజ న కమిటీని ఆ సంఘం జిల్లా అధ్య క్షులు మారబోయిన ధనుం జయ నియమించి నట్లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ముదిరాజ్ మండల యూత్ మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల యువజన సంఘం అధ్యక్షులుగా దుంపిల్ల పల్లి గ్రామానికి చెందిన బొజ్జం ప్రవీణ్ ను, ప్రధాన కార్యదర్శిగా కనిపర్తి గ్రామానికి చెందిన సాదు నగేష్ ను నియమిస్తూ వారికి నియామక పత్రాన్ని అందజేసినట్లు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మారబోయిన ధనుంజయ తెలిపారు. కుల అభివృద్ధి కోసం యువకులు పనిచేయాలని మారబోయిన ధనుంజయ ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతనంగా నియామకమైన ముదిరాజ్ మహాసభ మండల యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, నగేష్ లు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘం అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా డైరెక్టర్ బోయిన తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు జంగేటి సుధాకర్, తిరుమలగిరి గ్రామ అధ్యక్షుడు పరిష రాజయ్య, రామన్నగూడెం గ్రామ అధ్యక్షుడు జంగేటి రవి, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు పరిష సురేష్, గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు బొమ్మ తిరుపతి, యూత్ అధ్యక్షులు దండేబోయిన సంతోష్ , నారాయణపురం మత్స్యశాఖ అధ్యక్షులు మొటం భద్రయ్య, బింగి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొజ్జం రవి, కుక్కల సాగర్, కులస్తులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని జిల్లా ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో ఆదివారం విద్యాశాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర, నేనే సీఎం అయితే ఏం చేస్తావ్ ఈ రెండు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల్లో పాల్గొంటే జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. విజేతలు రీతు, నిహారిక, కీర్తన, వివేకవర్ధిని, సమన్విత, అభినయ్, సందేష్, కావ్యలు గెలుపొందారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా స్థాయికి వెళ్లారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, ఇంద్రసేనారెడ్డి, రాజ్‌గౌడ్, రావుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

దుగ్గొండి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని దుగ్గొండి ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పల్లె రమేష్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని ఆత్మబలిదారం చేసుకున్నారన్నారు. గ్రామ గ్రామాన ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముత్యాల స్వామి, నాయకులు, బూసాని రమేష్, దార రాములు, తిరుపతి, బండారి రమేష్, ఉడుత సాంబయ్య, గిన్నె ప్రభాకర్, చిట్టబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు అంకితభావంతో పనిచేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ప్రజ లకు అందుబాటులో ఉండి అనుని త్యం సేవలందించాలని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కొత్తగా శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన కానిస్టేబుళ్లను వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశాల మేరకు ఆరుగురు పోలీసులు దుగ్గొండి పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. బాధ్యతలు చేపట్టిన సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఎలాంటి వాటికి లొంగకుండా ప్రజలకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగభవాణి, ప్రభాతరత్న, శ్రీజ, సాయికుమార్, రాజులకు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*గూడూరు, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజయోత్సవాల్లో మొదటి దినం విద్యా దినోత్సవం సందర్భంగా ఈ మండలస్థాయి పోటీలను గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కాగా ఈ వ్యాసరచన పోటీల్లో ప్రథమస్థానం మండలంలోని అయోధ్యాపురం పాఠశాలకు చెందిన విద్యార్థి డి అనిల్ దక్కించుకున్నారని, అదేవిధంగా ద్వితీయ స్థానంలో తీగలవేణి జెడ్పీహైస్కూల్ బాలిక పరమేశ్వరి, తృతీయ స్థానంలో దామరవంచ గిరిజన గురుకుల విద్యాలయ విద్యార్థి బి ఉదయ్‌కిరణ్‌లు నిలిచినట్లు ఎమ్మీఓ జె రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు బహుకరించారు. మండలస్థాయిలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థి అనిల్ జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు ఎమ్మీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి చంద్రమౌళి, భిక్షపతి, రవికుమార్, వంగరాజు, అప్పారావు, ఉమారాణి, ఊకె లక్ష్మయ్య పాల్గొన్నారు.




# ఘనంగా కార్తీక వన సమారాధన

*గూడూరు, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

మండలానికి చెందిన కౌండిన్య గోపా పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీకమాస సామూహిక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు వివిధ గ్రామాలకు చెందిన గౌడ కటుంబాల వారు మండలంలోని మట్టెవాడ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఈ వనభోజన కార్యక్రమానికి తరలివెళ్లారు. రోజంతా ఉత్సాహంగా గడిపారు. సాంప్రదాయ రీతిలో ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు కార్తీకమాస వనభోజనాల ప్రాముఖ్యత గురించి తమ ప్రసంగాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సీనియర్ సిటిజన్స్‌కు, ఉపాధ్యాయులకు పొదుపు సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేసారు. సమావేశానంతరం సామూహిక భోజనాలు చేసారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా భాద్యులు బిక్కి వెంకటేశ్వర్లు, చిత్తనూరు శ్రీనివాస్, జెర్రిపోతుల వెంకన్న, కంకటి ముత్యేశ్వర్, మండల భాధ్యులు కన్న వెంకటేశ్వర్లు, సమ్మెట సుధాకర్, కంకటి ఉప్పలయ్య, బొలగాని వెంకటనర్సు, భూసారపు లక్ష్మీనర్సు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

**ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్**

*కేసముద్రం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

ప్రభుత్వ విద్యా సంస్థలు, గురుకులాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం కేసముద్రం మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఆశ్రమ విద్యాలయ ప్రాంగణాన్ని, పరిసరాలను పరిశీలించిన హుసేన్‌నాయక్ అనంతరం అక్కడి విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల జీవితాలను మార్చగలిగిన ఒకే ఒక ఆయుధం విద్య అని, దానిని సక్రమంగా విద్యార్థులకు అందించడంలో ఉపాధ్యాయులందరు భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు కూడా విద్యతో పాటు తమ సంస్కృతి సాంప్రదాయాలను అచరిస్తూ విద్యను అభ్యసించాలని కోరారు. పలు అంశాలపై విద్యార్థులకు ఆయన దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్‌తో పాటు బోధనా సిబ్బంది పాల్గొన్నారు.



# భార్యను కడతేర్చిన భర్త

*కేసముద్రం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

అనుమానమే పెనుభూతంగా మారి కట్టుకున్న భార్యనే కడతేర్చాడు ఓ ప్రబుద్ధుడు. తన భార్య వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నదన్న అనుమానంతో పైశాచికంగా మారాడు. భార్యను గొంతు నులిపి హతమార్చాడు. ఈ సంఘటన కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కేసముద్రంకు చెందిన బత్తుల వీరన్న పదమూడు సంవత్సరాల క్రితం అనూషను వివాహమాడారు. వారికి ఓ కుమారుడు కూడా ఉన్నాడు. కాగా భార్య అనూష (30)పై అనుమానం పెంచుకున్న వీరన్న ఆమెను గొంతు నులిమి చంపి తానే ఆత్మహత్యకు పాల్పడినట్లు చిత్రీకరించాడు. భార్య మృతితో వీరన్న ఇల్లు వదిలి పారిపోయాడు. మృతురాలి తండ్రి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, స్థానిక ఎస్ఐ మురళీధర్‌రాజ్‌లు తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.



# అడవిలో నిప్పు నివారణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు.

*గంగారం డిసెంబర్01(ప్రభాతవార్త)*


గంగారం మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఆదివారం అటవీ అధికారి శ్రీనివాసన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అడవిలో మంటలు అంటుకొని చెట్లు ధ్వంసం అవుతున్న సమయంలో మంటలు ఎలా ఆర్పవచ్చు అని సిబ్బందికి గ్రామస్తులకు తెలియజేసారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓలు, కారుణనాయక్, సతీష్, ఎఫ్ ఎస్ ఓ బిఓలు, జ్ఞానేశ్వర్, రాంబాబు, పుల్సింగ్, సాగర్, రమేష్, పాల్గొన్నారు



# అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ఎంపైర్‌గా రాజేందర్

*కేసముద్రం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరగనున్న అంతర్జాతీయ యోనెక్స్ సన్‌రైజ్ గౌహతి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలకు కేసముద్రం ఉన్నత పాఠశాల పిడి రాజేందర్ ఎంపికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రమేష్‌కుమార్, పి రమేష్‌రెడ్డిలు తెలిపారు. ఈనెల 3 నుండి 8 వరకు ఈ బ్యాడ్మింటన్ పోటీలు గౌహతి నగరంలోని సారసజాయ్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతాయని తెలిపారు. రాజేందర్ గతంలో కూడా అనేక జాతీయ, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలతో పాటు ఒలంపిక్స్‌లో కూడా న్యాయ నిర్ణేతగా వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్‌ను జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు ఎం జితేందర్‌రెడ్డితో పాటు మోహన్‌రావు, నాగకిషన్, శ్యాంకుమార్, శ్రీధర్, కిషోర్, ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, మురళి, హైస్కూల్ హెచ్‌ఎం రాజులు అభినందించారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఎఓ

*గూడూరు, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

గూడూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించారు. అనంతరం ధాన్యం తేమ శాతాన్ని లెక్క చూసారు. ఈ సందర్భంగా రైతులకు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించే ముందు ఎఫ్‌ఎక్యూ నిబంధనలు పాటించాలని సూచించారు. తద్వారా ప్రభుత్వం అందించే బోనస్ పొందే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులందరు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న తమ ధాన్యంపై టార్పిలిన్లు కప్పుకొని ధాన్యం తడవకుండా కాపాడుకోవాలన్నారు. డిఎఓ వెంట తహసిల్దార్ స్వేత, ఎఓ అబ్దుల్‌మాలిక్ పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణి

*గూడూరు, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

స్థానిక వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆది వారం పేద కుటుంబాలకు చెందిన పలువురికి దుప్పట్లు పంపిణి చేసారు. భద్రతా దళ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వారు ఈ కార్యక్రమం చేపట్టారు. చలి ఉధృతి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కప్పుకోవడానికి కనీసం దుప్పట్లు కూడా లేని వారిని గుర్తించి 50 మందికి దుప్పట్లు పంపిణి చేసినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆరె వీరన్నతో పాటు వీర భిక్షపతి, జూలూరు శ్రీనివాస్, దొడ్డ శ్రీనివాస్, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, రాంబాబు, క్రాంతి, సమ్మయ్య, యుగంధర్, జుంకీలాల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కటుంబాన్ని పరామర్శించిన హుసేన్‌నాయక్

*గూడూరు, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

మండలంలోని ఏపూరు గ్రామ వాసికి చెందిన వాంకుడోతు రాం జ్యోతి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ ఆది వారం పరామర్శించారు. ఆయన తన జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఏపూరు గ్రామాన్ని సందర్శించారు. ఈమేరకు రాంజ్యోతి ఇంటికి వెళ్లిన హుసేన్‌నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్, నాయిని ధర్మారెడ్డి, రాంబాబు, శ్రీనివాస్, రామన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యాసరచన పోటీల్లో మండల టాపర్‌గా అప్ల

*కేసముద్రం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)*

ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో 'రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్' అనే అంశంపై ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించగా అదే పాఠశాలకు చెందిన ఎండి అఫ్ల నిఖత్ ప్రథమస్థానం సాధించినట్లు ఎమ్మీఓ యాదగిరి తెలిపారు. ఈ విద్యార్థి ఈనెల 2న జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. మండలస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులతో పాటు మిఠాయిలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చీకటి వెంట్రానర్సయ్య, కోఆర్డినేటర్ ఖాదర్, ఉపాధ్యాయులు లక్ష్మీకుమారి, సుష్మ, మోహనకృష్ణ, రామరాజు పాల్గొన్నారు.



## కోట గుళ్ళులో కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి

### కాత్యాయని పూజలు

ప్రభాత ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి



గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆదివారం అమావాస్య సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి కాత్యాయని వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కలెక్టర్ సతీమణి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. కాకతీయులు నిర్మించిన గణపేశ్వరాలయం కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతంగా ఉందని ఆమె ఈ సందర్భంగా అన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### -జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్1,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిచాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి సూచించారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని స్థానిక ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వంటల పోటీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ఈ పోటీల్లో చేసిన తీరుగా పాఠశాలల్లో కూడా చేయాలని తెలిపారు. వంటచేసే పరిసర ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు రుచిగా వంటకాలు చేయాలన్నారు. ఈ పోటీల్లో డోర్నకల్ మండలానికి ప్రథమస్థానం రాగా, ద్వితీయస్థానం మహబూబాబాద్, తృతీయస్థానం మరిపెడ వారు గెలుచుకున్నట్లు తెలిపారు. వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఎంపిసి చైర్‌పర్సన్ శ్రీలత, కార్యక్రమ నిర్వహకులు గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వర్చువల్‌గా నర్సింగ్‌కాలేజీ ప్రారంభం

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ఆదివారంనుంచి ఈనెల 9వ తేదీ వరకు నిర్వహించనున్న సందర్భంగా నేడు (సోమవారం) సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా నర్సింగ్ కళాశాలను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకు సంబంధించి ఉదయం 11గంటలకు నర్సింగకాలేజీ ప్రారంభ కార్యక్రమాన్ని మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని మండలాల్లో ఎంఈవోల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్‌లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించాల్సిందిగా డీఈవోను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

# ఉత్సాహంగా 2కె రన్

### - ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టిసారించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, డిసెంబరు1 ప్రభాతవార్త :






ఆరోగ్యవిషయంలో ప్రతీ ఒక్కరూ ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి కానున్న నేపథ్యంలో ఆదివారం నుంచి ఈనెల 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటిరోజైన ఆదివారం జిల్లాలోని నెహ్రూపార్కు నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం వరకు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కెరన్‌ను డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా "ఆరోగ్యమే మహాభాగ్యం" నినాదంతో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించేందుకే 2కె రన్ నిర్వహించామని తెలిపారు. ఆరోగ్యం విషయంలో ప్రతీ ఒక్కరూ ప్రత్యేక దృష్టిసారించాలని, ఇలాంటి రన్స్ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యు వత, వయో వృద్ధులకు అత్యంత సహాయ కరంగా ఉంటుందని తెలిపారు. ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక,రన్నింగ్ లాంటివి అవసరమని, 1 2కె రన్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలియ చేశారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ వెంకట్‌రెడ్డి, డీఏఓ రామా రావునాయక్, జనగామ ఏసీపీ కె.పార్థసారథి, డీఈఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు, యువత, వయో వృద్ధులు ప్రాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకోవాలి

### -ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్1,ప్రభాతవార్త:



విద్యార్థులు శాస్త్రీయ దృక్పదంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని స్థానిక అనంతారం మోడల్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న సైన్స్ ఫెయిర్, జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల ముగింపు సమావేశాలకు వారితో పాటు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టోప్పోలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహిం చాలన్నారు. సైన్స్ ఫెయిర్ విద్యార్థులకు మరింత నైపుణ్యాన్ని పెంపొం దించుకోవడానికి ఉపయోగపడుతాయన్నారు. సుస్థిరమైన అభివృద్ధిని శాస్త్ర విజ్ఞానం ద్వారా సాదించుకోవచ్చున్నారు. బాల్యం నుండి విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకొని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చు కోవాలన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులకు సెమినార్‌లు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రదర్శనను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు చివరి రోజు పదివేల మంది విద్యార్థులు ప్రదర్శనలను తిలకించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఈసిజి శ్రీరాములు, జిల్లాలోని ఆయా మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు లచ్చిరాంనాయక్, సంకా బద్రినారాయణ, శంకర్, రాందాస్, గురునాథరావు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నివారణ చర్యలపై పట్టింపేది

### చెత్తతో నిండిన సైడ్ డ్రైనేజీలు

### కంపు కొడుతున్న కాలనీలు

### పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రభాతవార్త,రేగొండ :



కాలనీలో ఎక్కడి చెత్త అక్కడే, సైడ్ డ్రైనేజీల్లో చెత్త పేరుక పోయి కంపు కొడుతున్న పట్టించుకునేవారు కరువయ్యారు. ఇది రేగొండ మండల కేంద్రంలోని పరిస్థితి. గ్రామ పంచాయతీ చుట్టూ ఉన్న కాలనీలో కూడా కనీసం చెత్త తీయడం లేదంటే పంచాయతీ కార్యదర్శి పని తీరుకు అద్దం పడుతుంది. శుక్రవారం వార్తాపత్రికలో వచ్చిన అపరిశుభ్రతకు కేరాఫ్ రేగొండ అనే వార్తను చూసిన ప్రజలు ఫోన్ చేసి ఫోటోలు వాట్సాప్ లో పెడుతున్నారు. సైడ్ డ్రైనేజీలు పేరుకపోయిన చెత్తాచెదారం, కాలనీల్లో ఎక్కడ చెత్త అక్కడే ఉన్న ఫోటోలను పెట్టి వార్తారాయమని ఫోన్ చేసి చెప్పున్నారు అంటే పరిస్థితి ఎంత అద్వానంగా ఉందో అర్థమవుతుంది. కనీసం కాలనీలో కంపుకొట్టకుండా బిలీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్తాచెదారం, సైడ్ డ్రైనేజ్ కాలువల్లో పూడిక పేరుకుపోయి ఎక్కడి నీరు అక్కడే నిలిచి దోమలు ఈగలు పెరిగి ప్రజలను ఇబ్బందుల గురవుతున్నారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య నివారణ చర్యలపై అధికారుల పట్టింపేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి పనిచేయడం లేదని, గ్రామపంచాయతీకే పరిమితం అవుతుందని ప్రజలు ఆరోపిసు న్నారు. పనిచేయని పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి రేగొండ మండల కేంద్రంలో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.